/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
21-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 232
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, గురువారం, తిథి : షష్టి మ.02.14 వరకు, నక్షత్రం: అనురాధ, మ:03.35 వరకు, వర్జ్యం: సా.09.11-10.47 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.09-10.57 వరకు, రాహుకాలం: మ.01.39-03.09 వరకు



## చంద్రుడిపైకి తిరిగి పగటి కాంతి..

2

2 రోజుల్లో దక్షిణ ధ్రువంపై సూర్యోదయం..
రోవర్, ల్యాండర్లను మేల్కొలిపేందుకు ప్రయత్నిస్తాం: ఇస్రో



## చట్టసభల్లో అవినీతి

అవినీతి నేతల కేసుల విచారణ
1998 నాటి తీర్పు పునఃపరిశీలిస్తాం: సుప్రీం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలకు విచారణ నుంచి మినహాయింపునిస్తూ 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించేందుకు అంగీకరించింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల ..మిగతా 2లో



## కెనడా వ్యవహారాలపై ప్రధాని ఆరా

మోడీతో విదేశాంగ మంత్రి భేటీ
కెనడాలో భారతీయులు అప్రమత్తం కావాలి
హెచ్చరించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :** ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదం రాజుకుంది. ఈ ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం ..మిగతా 2లో



## ఇది ఒక విప్లవాత్మక పరిణామం

మహిళా రిజర్వేషన్ బిల్లు అత్యంత పరివర్తనాత్మకమైనది
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :** మనకాలంలో లింగసమానత్వ న్యాయాన్ని అందించే అత్యంత పరివర్తనాత్మకమైనది మహిళా రిజర్వేషన్ బిల్లు అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభివర్ణించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు వల్ల లోక్‌సభ, అసెంబ్లీస్థానాల్లో 33 శాతం మహిళలకు ..మిగతా 2లో

### మంచిమాట

నీ గమ్యం చేరే దారిలో
ఈర్ష్య పడే కళ్ళుంటాయి.
ఎత్తిచూపే వేళ్ళుంటాయి.
వ్యంగంగా మాట్లాడే నోళ్ళు
ఉంటాయి. బెదిరావో నీ గమ్యం
చేరలేవు. సాగిపో నిరంతరంగా..
పరిస్థితులు ఎప్పుడూ స్థిరం కాదు.
కష్టం ఎప్పుడు వృధా పోదు.

శుభోదయం




# బిల్లు పాస్


## మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మహిళా రిజర్వేషన్ల బిల్లుపై లోక్‌సభలో ఓటింగ్
తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి అర్జున్‌రామ్
బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన ఇద్దరు ఎంపీలు
బిల్లుపై సభలో 8 గంటల పాటు కొనసాగిన చర్చ
ఓబీసీ కోటా ఉండాలని విపక్షాల డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :**

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సెప్టెంబర్ 19న ప్రవేశపెట్టగా.. బుధవారం దీనిపై ..మిగతా 5లో

## సెక్యులర్, సోషలిస్ట్ పదాలు ఎక్కడ?





కలకలం రేపుతున్న రాజ్యాంగం కొత్త కాపీలు..
రాజ్యాంగం నుంచి పదాలు మాయం.. మండిపడ్డ కాంగ్రెస్
కాంగ్రెస్ లోక్ సభాపక్షనేత అధీర్ రంజన్ చౌదరి విమర్శలు

## మహిళా బిల్లుపైనా పార్లమెంట్‌లో వాడీవేడి చర్చ

కేంద్రానికి మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదు
చర్చలో విపక్ష మహిళా ఎంపీల విమర్శ
తిప్పికొట్టిన మంత్రి స్మృతి ఇరానీ
మహిళల కోసం మగాళ్లు మాట్లాడకూడదా..?
కాంగ్రెస్‌పై అమిత్ షా విమర్శలు..

వివరాలు...5లో

### రాజీవ్ గాంధీ కల నెరవేరింది: సోనియా గాంధీ



కాంగ్రెస్ పార్టీ తరపున ఈ నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం. ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు.

## వచ్చే నెలలో కాంగ్రెస్ బస్సు యాత్ర

తొలివారంలోనే మొదలు.. 10-12 రోజులు చేపట్టాలని నిర్ణయం
రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలంతా పాల్గొనాలని స్క్రీనింగ్ కమిటీ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల మొదటి వారంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా ఇందులో కలసి పాల్గొనను న్నారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. నిజానికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ



చేసే అభ్యర్థుల ఖరారు కోసం బుధ, గురువారాల్లో స్క్రీనింగ్ కమిటీ ..మిగతా 2లో

## విచారించే పరిధి మాకు లేదు

కృష్ణా ట్రిబ్యునల్-2 కీలక తీర్పు
'పాలమూరు'పై ఏపీ కేసు కొట్టివేత
సరైన వేదికను ఆశ్రయించే స్వేచ్ఛ ఏపీకి ఉందని స్పష్టీకరణ
పాలమూరు పాత ప్రాజెక్టే అన్న తెలంగాణ వాదనలకు తిరస్కృతి
జీవో 246తో ప్రాజెక్టుకు 90 టీఎంసీలను కేటాయించిన రాష్ట్రం
ఈ జీవో నిలుపుదలకు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన ఏపీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ గత ఏడాది ఆగస్టు 18న తెలంగాణ రాష్ట్రం జారీ చేసిన జీవో 246ను సవాలు చేస్తూ ఏపీ వేసిన కేసు (ఇంటర్లొక్యూటరీ అప్లికేషన్)ను జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్-2 కొట్టేసింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు నిర్దిష్ట జల కేటాయింపులపై కృష్ణా ట్రిబ్యునల్-2 తుది నిర్ణయం తీసుకునే వరకు ఈ జీవో అమలును నిలిపివేసి తమ రాష్ట్రానికి మధ్యంతర ఉపశమనం కల్పించాలంటూ ఏపీ వేసిన కేసును విచారించే పరిధి తమకు లేదని పేర్కొంది. చట్టానికి లోబడి ఉపశమనం కోసం మరో వేదికను ఆశ్రయించే స్వేచ్ఛను ఏపీకి కల్పించింది. ఈ మేరకు జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని జస్టిస్ ఎస్.తలపాత్ర, జస్టిస్ రామ్మోహన్‌రెడ్డితో కూడిన కృష్ణా ..మిగతా 2లో




## నా సీటు వదులుకోవడానికి సిద్ధం

మహిళల కోటా కావాల్సిందే
అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా భాగ్యనగరం
లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్
మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్స్‌పార్కు ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** భారత పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరుగుతోంది. ఈ బిల్లును మేము మనస్ఫూర్తిగా ..మిగతా 2లో

## పార్లమెంట్‌లో ఓబీసీ బిల్లు ఆమోదించాలి

త్వరలోనే 33 జిల్లాల్లో బీసీ చైతన్య సదస్సులు..
కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాటం
మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా పెట్టాలి
బీసీ కులాలకు చెందిన కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ కమిషన్ సభ్యుల డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** చట్టసభల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించే ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో వెంటనే ఆమోదించాలని బీసీ కులాలకు ..మిగతా 2లో



## కలెక్టరేట్ల ముట్టడి ఉద్రిక్తం

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె..
డిమాండ్లు పరిష్కరించాలంటూ బైఠాయింపు
పలుచోట్ల లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం..
పోలీసుల అడ్డగింత, అరెస్టులతో ఉద్రిక్తత

**హైదరాబాద్/ఆదిలాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** అంగన్వాడీల్లోని టీచర్లు, హెల్పర్లు తలపెట్టిన సమ్మె పదోరోజూ ఉధృతంగా కొనసాగింది. ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి నిర్వహించారు. టీచర్లు, హెల్పర్లు అన్ని జిల్లాల ..మిగతా 2లో

## చట్టసభల్లో అవినీతి..

(మొదటిపేజీ తరువాయి)

ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తెలిపింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశాన్ని 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. ఈ కేసుకు ఎంతో ప్రాముఖ్యత ఉందంటూ ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. తాజా ఆ కేసును పరిశీలించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం.. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునః పరిశీలిస్తామని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

## కెనడా వ్యవహారాలపై ప్రధాని ఆరా

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బుధవారం భేటీ అయినట్లు తెలుస్తోంది. ఉదయం పార్లమెంట్ భవనంలో ప్రధానితో సమావేశమైన జైశంకర్.. వివాదం గురించి ఆయనకు వివరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు, కెనడాలో భారతీయల పరిస్థితిపై కూడా ఆయన మోదీకి నివేదించినట్లు సమాచారం. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ (కేటీఎఫ్) నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తమ పార్లమెంట్‌లో వ్యాఖ్యానించడం తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇవి అసంబద్ధ విమర్శలని కొట్టిపారేసింది. ట్రూడో వ్యాఖ్యలతో నిజ్జర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం చేసిన కెనడా.. ఆ దేశంలోని మన దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేసింది. దీనికి బదులుగా భారత్ కూడా కెనడా దౌత్యవేత్తను దేశం నుంచి బహిష్కరించింది.

**కెనడాలో భారతీయులు అప్రమత్తం కావాలి**

కెనడాలో భారత్ వ్యతిరేక కార్యకలాపాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. నిజ్జర్ హత్య విషయంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉధృతమవుతున్నాయి. ఇప్పటికే కెనడా రాయబారిపై భారత్ నిషేధం విధించింది. అటు కెనడా కూడా భారత రాయబారిని నిషేధించింది. రోజురోజుకీ వివాదం ముదురుతుండడం వల్ల భారత్ అప్రమత్తమైంది. కెనడాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది. భారత్‌కి వెళ్లే వాళ్లపై ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది కెనడా. ఇప్పుడు భారత విదేశాంగ శాఖ కెనడాలోని భారతీయుల కోసం అడ్వైజరీ జారీ చేసింది. రాజకీయ కక్షతో కొందరు హింసను ప్రేరేపిస్తున్నారని వెల్లడించింది. ప్రయాణాలు చేయాలనుకునే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కెనడాలోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్టు స్పష్టం చేసింది. కెనడాలోని భారతీయ విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని భారత విదేశాంగ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబర్‌లోనూ ఇదే తరహా అడ్వైజరీ జారీ చేసింది. దాదాపు ఏడాదిగా అక్కడ పరిస్థితులు ఇలానే ఉన్నాయి. పలు హిందూ ఆలయాలపై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడులు చేస్తున్నారు. కెనడాలోని భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ కక్షతో కొందరు హింసకు పాల్పడుతున్నారు. ప్రయాణాలు చేయాలనుకునే వాళ్లు జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా విద్యార్థులు ఒట్టావాలోని హై కమిషన్ ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అవ్వండి. లేదంటే టొర్నటోలోని కాన్సులేట్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోండి. అలా అయితేనే అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించగలం. ప్రయాణాలపై ఆచితూచి వ్యవహరించండని తెలిపింది. కెనడాలో జరుగుతున్న హింసాత్మక ఘటనలు, ఉద్యమాలను తీవ్రంగా ఖండించింది. కెనడా ప్రభుత్వం ఈ వివాదాన్ని తీవ్రంగా పరిగణించాలని తేల్చి చెప్పింది. భారత్‌పై విషం చిమ్ముతున్న ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేసింది. భారతీయులపై హింసకు పాల్పడడం అంటే అది యూఎన్ ఛార్టర్‌ని ఉల్లంఘించినట్టే అవుతుందని హెచ్చరించింది. కెనడా ప్రధాని ఇప్పటికే ఈ వివాదంపై అమెరికా సాయం కోరారు. అమెరికా మాత్రం ఇంకా స్పందించలేదు.

## ఇది ఒక విప్లవాత్మక పరిణామం

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్ లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు స్థానిక సంస్థలలోనే 33 శాతం మహిళలకు లభిస్తుండగా, ఇప్పుడు లోక్‌సభ, శాసనసభల్లో కూడా లభించనుండడం విప్లవాత్మక పరిణామంగా ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ఆసియా పసిఫిక్ ద్వైవార్షిక సదస్సును బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. బుధవారం, గురువారం రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. గ్లోబల్ అలియన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సెక్రటరీ అమినా బోయాచ్, ఎపిఎఫ్ చైర్పర్సన్ డూహ్వాన్ సాంగ్, ఎన్‌హెచ్ఆర్సి చైర్పర్సన్ జస్టిస్ అరుణ్‌కుమార్ మిశ్రా తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## చంద్రుడిపైకి తిరిగి పగటి కాంతి..

శ్రీహరికోట/బెంగళూరు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): చంద్రుడిపై పక్షం రోజుల చీకటి తరువాత పగటి కాంతులు పర్చుకుంటున్నాయి. ఇది భారతదేశపు ఇస్రో చంద్రయాన్ 3కు నిజంగానే ఉషోదయం అయింది. చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్లు నిద్రాణస్థితి నుంచి బయటకు రావడంపై ఇస్రో శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్కడి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను ఎలక్ట్రానిక్ పరికరాలు తట్టుకోవడం, రీఛార్జి కావడంపైనే ఇది ఆధారపడి ఉంది. చంద్రయాన్-3 దిగిన శివశక్తి పాయింట్ వద్ద పగటి సమయం ముగిసి చీకట్లు అలముకోవడంతో ఇస్రో ఈ నెల 2, 4 తేదీల్లో ల్యాండర్, రోవర్లను నిద్రాణస్థితిలోకి పంపింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై కాలుమోపిన వాటిని 14 రోజులు పనిచేసేలా రూపొందించారు. ల్యాండింగ్ ప్రాంతంలో సూర్యోదయం కోసం మరో రెండు రోజులు వేచిచూడాల్సి ఉందని, ఈ నెల 22 తర్వాత రోవర్, ల్యాండర్లను మేల్కొలిపేందుకు ప్రయత్నిస్తామని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇవి నిద్రలేవడం జరిగితే గొప్ప పరిణామం అవుతుందని ఇస్రో తెలిపింది.

# విచారించే పరిధి మాకు లేదు

(మొదటిపేజీ తరువాయి)

ట్రిబ్యునల్-2 బుధవారం కీలక తీర్పు వెలువరించింది. మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పాత ప్రాజెక్టేనని, ఉమ్మడి రాష్ట్రంలోనే శ్రీకారం చుట్టారని తెలంగాణ చేసిన వాదనలను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. గతేడాది డిసెంబర్ 8న ఏపీ ఈ కేసును దాఖలు చేయగా, రెండు రాష్ట్రాలు దాదాపు 4 నెలల పాటు ట్రిబ్యునల్ ముందు సుదీర్ఘ వాదనలు వినిపించాయి. ఈ జీవోతో ఏపీ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏపీ చేసిన వాదనలతో తెలంగాణ విభేదించింది. పాలమూరు కొత్త ప్రాజెక్టే.. వేటిని కొత్త ప్రాజెక్టులుగా పరిగణించాలి అన్న అంశంపై రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో రూపొందించిన మార్గదర్శకాల ఆధారంగా పాలమూరుపై ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకుంది. సాంకేతిక-ఆర్థిక సాధికారతపై కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మదింపు జరగని ప్రాజెక్టులు, టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ ఆమోదించని ప్రాజెక్టులను కొత్త ప్రాజెక్టులుగా పరిగణిస్తారు. ఇంటేక్ పాయింట్, ప్రాజెక్టు ప్రాంతం, కాల్వలు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్, ఆయకట్టు ప్రాంతం, నిల్వ సామర్థ్యం, నీటి వినియోగం వంటి అంశాల్లో మార్పులు చోటు చేసుకున్నా కొత్త ప్రాజెక్టులుగానే పరిగణిస్తారు.

ఉమ్మడి రాష్ట్రంలో 70 టీఎంసీల వరద జలాలను జూరాల ప్రాజెక్టు ఫోర్షోర్ నుంచి 10 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రతిపాదించారు. అయితే తెలంగాణ వచ్చాక ప్రతిపాదనలను సమూలంగా మార్చివేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ఫోర్షోర్ నుంచి 70 శాతం లభ్యత ఆధారంగా 90 టీఎంసీల నికర జలాలను తరలించేలా ప్రాజెక్టును ప్రతిపాదించిన నేపథ్యంలో దీనిని కొత్త ప్రాజెక్టుగా పరిగణిస్తున్నట్టు ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 89 అమలు బాధ్యతలను కృష్ణా ట్రిబ్యునల్-2 చేపట్టిన నేపథ్యంలో.. తెలంగాణ జారీ చేసిన జీవోను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉపశమనం కల్పించే అధికారం ట్రిబ్యునల్కు మాత్రమే ఉందని ఏపీ ప్రభుత్వం చేసిన వాదనలను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. గతంలో కృష్ణా ట్రిబ్యునల్-1, కృష్ణా ట్రిబ్యునల్-2 లు గంపగుత్తగా కేటాయింపులు జరిపిన ప్రాజెక్టులకు మళ్లీ నిర్దిష్ట కేటాయింపులు జరిపే అధికారాన్ని మాత్రమే రాష్ట్ర పునర్వ్యిభజన చట్టంలోని సెక్షన్ 89 కింద తమకు కేటాయించారని తెలిపింది. గతంలో ఏ ట్రిబ్యునల్ కూడా కేటాయింపులు జరపని ప్రాజెక్టులకు సంబంధించిన వివాదాలు తమ పరిధిలోకి రావని పేర్కొంది. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పునః కేటాయింపులు జరిపే అంశం తమ పరిధిలో లేదని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. కేవలం రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు నిర్దిష్ట కేటాయింపులు జరపడమే తమ బాధ్యత అని పునరుద్ఘాటించింది. కాగా సెక్షన్ 89 కింద ట్రిబ్యునల్‌కు పరిమిత అధికారాలే ఉన్నాయని, ఏపీకి మధ్యంతర ఉపశమనం కల్పించే అధికారం అపెక్స్ కౌన్సిల్‌కు మాత్రమే ఉందని తెలంగాణ వాదించింది. అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టం 1956లోని సెక్షన్ 11 ప్రకారం జల వివాదాల విషయంలో సుప్రీం కోర్టుకు ఉన్న న్యాయ అధికారాలన్నీ ట్రిబ్యునల్కు ఉంటాయని 1993లో కావేరి ట్రిబ్యునల్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని ఏపీ గుర్తు చేసింది. ఈ మేరకు అధికారాలను వినియోగించి మధ్యంతర ఉపశమనం కల్పించాలని ఏపీ విజ్ఞప్తి చేసింది. అయితే తమకు అప్పగించిన బాధ్యతలకు లోబడి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర పునర్వ్యిభజన చట్టం 2014 వచ్చిన తర్వాత చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి వంటి కొత్త ప్రాజెక్టులు సెక్షన్ 89 కింద తమ పరిధిలోకి రావని కృష్ణా ట్రిబ్యునల్-2 తేల్చి చెప్పింది. ఇలావుండగా గతంలో గంపగుత్తగా కేటాయింపులు పొందిన ఏపీ, తెలంగాణలోని ప్రాజెక్టులకు సెక్షన్ 89 కింద నిర్దిష్ట కేటాయింపులు జరిపే అంశం ఇంకా ట్రిబ్యునల్లో విచారణ దశలోనే ఉంది. నిర్ణయం వచ్చే సరికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

## పార్లమెంట్‌లో ఓబీసీ బిల్లు ఆమోదించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్తో పాటు శాసనసభల్లో వెనుకబడిన తరగతులకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బేగంపేట హరితప్లాజాలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీకులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ కమిషన్ సభ్యులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. చట్టసభల్లో ఓబీసీలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ 2024లో సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని మహిళా ఓటర్లను ఆకర్షించేందుకే బీజేపీ బిల్లు ఆమోదించిందని, ఈ బిల్లులో బీసీ మహిళల సబ్‌కోటా తేల్చలేదని ఆరోపించారు. 50శాతం ఉన్న బీసీలకు మహిళల కోటాలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణా వాటర్ రీసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి.ప్రకాశ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి హోదాలో నరేంద్రమోదీ అగ్రకుల ఆధిపత్య అహంకారం ప్రదర్శిస్తున్నారని, ఆయన్ను బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిగా ప్రజలు పరిగణించడం లేదన్నారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించడంతోపాటు, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు.

టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ బీసీ ప్రధానితో బీసీల తలరాత మారుతుందని భావించామని, కానీ అలా జరగలేదని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, క్రిమిలేయర్ గైడ్లెన్స్ ప్రకారం ఆదాయ పరిమితి పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బీసీలను బీజేపీ రెండో శ్రేణి పౌరులుగా చూస్తుందన్నారు. వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయగౌడ్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, పిట్టల రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు తీరు నోటితో చెప్పి నొసటితో వెక్కిరించినట్టు ఉందని వారు మండిపడ్డారు. 33 జిల్లాల్లో బీసీ చైతన్య సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు అనిల్ కుర్మాచలం, రవీందర్ సింగ్, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, శుభప్రద్ పటేల్, నాయకులు తాడూరి శ్రీనివాస్, గోసుల శ్రీనివాస్ యాదవ్, జూలూరు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నా సీటు వదులుకోవడానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

స్వాగతిస్తున్నాం. ఈ బిల్లు అమలులోకి వస్తే మరింతమంది మహిళానేతలు ప్రజాజీవితంలోకి వస్తారు. నేను నా సీటు కోల్పోవాల్సి వచ్చినా దానికి సిద్ధంగా ఉన్నా. మనందరివి చాలా చిన్నజీవితాలు, అందులో నా పాత్ర నేను పోషించాననే అనుకుంటున్నాను'అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీ.రామారావు అన్నారు. 'క్యాపిటా లాండ్ ఇన్వెస్ట్మెంట్(సీఎల్ఐ) కొత్తగా పునర్నిర్మించిన 'ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్'(ఐటీపీహెచ్)ను కేటీఆర్ బుధవారం ప్రారంభించారు. హైదరాబాద్ నిర్మాణరంగం సింగపూర్ అభివృద్ధిని తలపిస్తోందని, ఆసియాఖండంలో అభివృద్ధి చెందిన సింగపూర్, జపాన్ వంటి దేశాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. తెలివైనవారు ఇతర అనుభవాల నుంచి నేర్చుకుంటారు అనే సామెతను గుర్తు చేస్తూ సింగపూర్ నుంచి అనేక అంశాలను హైదరాబాద్ అభివృద్ధిలో తాము అనుకరిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నిర్మాణరంగంలో భవిష్యత్లో మరిన్ని పెట్టుబడులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. క్యాపిటా లాండ్ ఇన్వెస్ట్‌మెంట్ తమ పెట్టుబడుల కోసం దేశంలోని ఇతర ప్రాంతాల వైపు చూడకుండా మాన్యుఫాక్చరింగ్, లైఫ్ సైన్సెస్ రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఐ ఇండియా సీఈఓ సంజీవ్దాస్ గుప్తా, సీఎల్ఐ ఇండియా పార్క్స్ సీఈఓ గౌరీశంకర్ నాగభూషణం, సింగపూర్ డిప్యూటీ స్పీకర్ జెస్సికా, సీఎల్ఐ చైర్మన్ మనోహర్ ఖైతాని, ఐటీ విభాగం చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్నాథ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**40 మెగావాట్ల డేటా సెంటర్**

క్యాపిటా లాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (సీఎల్ఐ) ఇటీవల మాదాపూర్‌లో పునర్ నిర్మించిన ఐటీపీహెచ్ బుధవారం ప్రారంభమైంది. ఈ బిజినెస్ పార్కులోని బ్లాక్ ఏ భవనంలో అంతర్జాతీయ సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకోవడంతో వందశాతం లీజ్ కమిట్మెంట్ జరిగినట్టు సీఎల్ఐ వెల్లడించింది. బ్లాక్ ఏ భవన్లో 1.4 మిలియన్ల చదరపు అడుగుల్లో అంతర్జాతీయ సంస్థలు బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్, ఎర్నెస్ట్ అండ్ యంగ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, యూ ఎస్ టెక్నాలజీ, వార్నర్ బ్రదర్స్, డిస్కవరీ వంటి సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

ఐటీపీహెచ్ దశలవారీగా వచ్చే 7 నుంచి పదే ళ్లలో క్యాపిటా లాండ్ ఇండియా ట్రస్ట్ (క్లింట్) పూర్తి చేస్తుంది. ఈ పార్కు పూర్తయితే 4.9 మిలియన్ అడుగుల ఏ గ్రేడ్ ఆఫీసు స్పేస్ అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ ఆవరణలో 40 మెగావాట్ల సామర్థ్యమున్న డేటా సెంటర్ ఏర్పాటు కోసం భూమిపూజ జరిగింది. క్లింట్కు దేశవ్యాప్తంగా ఆరు నగరాల్లో 12 బిజినెస్ పార్కులు ఉండగా, అందులో మూడు హైదరాబాద్లోనే ఉన్నాయి.

**వార్నర్ బ్రదర్స్ హైదరాబాద్ క్యాపబిలిటీ సెంటర్ ప్రారంభం**

ప్రపంచవ్యాప్తంగా మీడియా, వినోద రంగంలో పేరొందిన వార్నర్ బ్రదర్స్, డిస్కవరీ కార్యాలయాన్ని ఐటీపీహెచ్లో మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించారు. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ రాకతో మరిన్ని వైవిధ్యమైన కంపెనీలు హైదరాబాద్‌కు వస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌లో 2021-22లో 33శాతం, 2022-23లో 44శాతం ఐటీ ఉద్యోగాల కల్పన హైదరాబాద్‌లోనే జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వార్నర్ బ్రదర్స్, డిస్కవరీ సీఈఓ గున్నార్ వీడెన్ఫెల్స్, హైదరాబాద్ క్యాపబిలిటీ సెంటర్ బాధ్యులు జైదీప్ అగర్వాల్, హైదరాబాద్‌లో యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక విభాగ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌస్‌లో నీలి జెండాలు పాతుతాం

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



సిద్దిపేట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): రాజకీయ నాయకుల ఫాంహౌస్లలో నీలి జెండాలు పాతేస్తామని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బహుజన్ సమాజ్ పార్టీయేనని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో నిర్వహించిన బహుజన దండయాత్ర సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలలో ఉన్న బహుజనులందరూ బీఎస్పీకి ఓటు వేస్తారన్నారు. దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు, ఎస్టీబంధులతో పాటుగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దుకాణాన్ని సైతం ప్రజలు బంద్ పెట్టడం ఖాయమని చెప్పారు. బహుజనులకు కావాల్సింది గొర్రెలు, చేపలు కాదని, బీఎస్పీ అధికారంలోకి వస్తే బహుజనులు రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు, కంప్యూటర్ ఇంజనీర్లు అయ్యే అవకాశం ఉందన్నారు. సీఎం కేసీఆర్‌ను ఓడించేందుకు గజ్వేల్ బహుజనులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## రుణమాఫీకి మరో వెయ్యి కోట్లు రిలీజ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైతుల పంట రుణాల మాఫీ కోసం మరో రూ. 1000 కోట్లు రిలీజ్ చేసింది. తాజాగా రిలీజ్ చేసిన వెయ్యి కోట్లతో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 21.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.11,812 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండో విడత రుణమాఫీని 2023 ఆగస్టు 3వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రారంభించింది. మొత్తం 29.61 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.19వేల కోట్ల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 15న ఒకే రోజు రూ.5 వేల 809 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం.. 9 లక్షల మంది రైతులను రుణవిముక్తులను చేసింది. ఇప్పటి వరకు 1.20 లక్షల రుణాలు తీసుకున్న రైతులకు సంబంధించి రూ.99,999 రుణాన్ని మాఫీ చేయగా.. రాబోయే రోజుల్లో రూ.లక్ష రుణం తీసుకున్న రైతుల రుణం సైతం మాఫీ చేయనున్నది.



## వచ్చే నెలలో కాంగ్రెస్ బస్సు యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

భేటీ జరపాలని టీపీసీసీ నిర్ణయించింది. ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో భాగంగా స్క్రీనింగ్ కమిటీ సభ్యులైన ఎంపీలు ఉత్తమ్, రేవంత్ ఢిల్లీలోనే ఉండటంతో.. అక్కడే రెండు రోజుల పాటు కసరత్తు పూర్తి చేసి.. అభ్యర్థుల షార్ట్ లిస్ట్ జాబితాను ఏఐసీసీకి ఇవ్వాలని భావించారు. కానీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియతో ఎంపీలు ఇద్దరూ అక్కడే ఉండిపోయారు. వారు లోక్సభ నుంచి వచ్చాక స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు ఠాక్రే, భట్టి తదితరులతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ఎండగట్టాలని తీర్మానించారు. అక్టోబర్ తొలివారంలో మొదలుపెట్టి, 10-12 రోజుల పాటు బస్సుయాత్ర చేపట్టాలని.. యాత్ర రూట్మ్యాప్, షెడ్యూల్ను త్వరలో ఖరారు చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇక గురువారం తిరిగి స్క్రీనింగ్ కమిటీ సమావేశమై అభ్యర్థుల ఖరారు కసరత్తు పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది.

కమిటీలోకి మరో ఇద్దరు.. స్క్రీనింగ్ కమిటీలోకి మరో ఇద్దరు నాయకులను తీసుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్రెడ్డిలను స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా నియమించినట్టు గాంధీ భవన్ వర్గాలు వెల్లడించాయి.

## కలెక్టరేట్ల ముట్టడి ఉద్రిక్తం

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టరేట్ల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఈనెల 11వ తేదీ నుంచి అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. అంగన్వాడీ టీచర్ల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీసు పెన్షన్, ఆరోగ్య పథకాలు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలకు దిగడంతో పోలీసులు వారిని నిలువరించి అరెస్టు చేశారు. ఈ క్రమంలో చాలాచోట్ల ఉద్యోగులు, పోలీసులకు మధ్య తోపులాటలు జరిగాయి.

**ఆదిలాబాద్‌లో జుట్లు పట్టుకుని..**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వందలాదిగా తరలివచ్చిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తోపులాటలో పలువురు అంగన్వాడీలు, పోలీసులకు గాయాలయ్యాయి. అంగన్వాడీలను నిలువరించే క్రమంలో తలమడుగు ఎస్ఐ ధనశ్రీ ఓ అంగన్వాడీ జుట్టు పట్టుకుని నెట్టివేసే ప్రయత్నం చేశారు. దీంతో పలువురు అంగన్వాడీలు ఎస్సై ధనశ్రీని జుట్టు పట్టుకుని లాక్కెళ్లారు.

సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు పలువురిని పోలీసులు అరెస్టు చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొంతమంది అంగన్వాడీలు స్టేషన్‌కు చేరుకుని బైఠాయించడంతో కొద్దిసేపటి తర్వాత వారిని విడుదల చేశారు. వారంతా తిరిగి కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన కొనసాగించడంతో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వారి వద్దకు వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కాగా సమ్మె శిబిరానికి చేరుకున్న తర్వాత బేల మండలం సదల్పూర్ అంగన్వాడీ టీచర్ ప్రగతి స్పృహ తప్పి పడిపోయింది. దీంతో ఆమెను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

**జగిత్యాలలో పోలీసులపై దాడి**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద ముట్టడి కూడా ఉద్రిక్తతకు దారితీసింది. అంగన్వాడీలు లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు బారికేడ్లను ధ్వంసం చేశారు. పోలీసులపై దాడికి దిగడంతో పలువురు గాయపడ్డారు. బాధిత పోలీసుల ఫిర్యాదు మేరకు పలువురు అంగన్ వాడీలపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు.

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఈశ్వర్రావు తదితరులు అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు కూడా అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, మినీ వర్కర్లు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వారితో పాటు సీఐటీయూ నాయకులు గేట్లు ఎక్కి లోనికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పలువురికి గాయాలయ్యాయి.

## అలెర్ట్.. టెట్ కీ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రిలిమినరీ కీ రిలీజైంది. పేపర్-1, 2 కీలను 2023 సెప్టెంబర్ 20న అధికారులు రిలీజ్ చేశారు. సెప్టేంబర్ 23 వరకు అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామని తెలిపారు. ట్ట్మ.ఛిజుజౌ౧.జీ లో ప్రాథమిక కీని అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. .రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 15న జరిగిన టెట్ పేపర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,26,744 మంది(84.12 శాతం) పరీక్ష రాశారు. బీఈడీ విద్యార్థులకే అర్హత ఉన్న పేపర్-2కు 2,08,498మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 91.11 శాతం మంది హాజరైన విషయం తెలిసిందే. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరుగగా.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్ష నిర్వహించింది. టెట్ ఫలితాలు సెప్టెంబర్ 27న విడుదల కానున్నాయి.

# ఎంపిటిసిలకు నిధులు విధులు ఇవ్వాలి

- ఎంపిటిసిల వ్యవస్థపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సభ బహిష్కరణ
- నిధులు ఇప్పించండి అంటూ కాళ్లు మొక్కిన ఎంపిటిసి





కొండపాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఎంపిటిసిలుగా ఎన్నికయ్యాం. నాలుగు సంవత్సరాలు గడిచింది. ఒక్క పని చేయలేదు. నిధులు లేవు. విధులు లేవు. ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాము. తమ వ్యవస్థంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. నిధులు విధులు లేని మేమెందుకు సభలో ఉండాలి. అంటూ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభను బహిష్కరించారు. బుధవారం కొండపాక మండలం సర్వసభ్య సమావేశం ఎంపిపి రాగల సుగుణదుర్గయ్య అధ్యక్షతన ప్రారంభమైంది.



సభ ప్రారంభంలోనే సభ్యులంతా ముక్తకంఠంతో తమకు ఇవ్వాల్సిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటి వరకు వాటి అమలుకు నోచుకోలేదన్నారు. నిధులు విధులు ఇస్తారా. ఇవ్వరా. అంటూ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో ఇవ్వకపోతే రాజీనామాలకు సైతం సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే కొండపాక మండలం ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. మాకు జరుగుతున్న అన్యాయాన్ని మొరపెట్టుకుందాంటే మాకు సీఎం అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఊరికి వెళ్లినా గ్రామాల్లో ఏ పని చేయకుండా ప్రజల వద్ద తిరగలేకపోతున్నామని వాపోయారు. నిధులు ఇప్పించాలని ప్రాధేయపడుతూ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా ఎంపిపి సుగుణ దుర్గయ్యల కాళ్లు మొక్కాడు. నిధులు విధులు ఇవ్వకపోతే ఎంపిటిసిల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలోకి రమ్మని ఎంత చెప్పినప్పటికీ సభను బహిష్కరించి సభ్యులు వెళ్లిపోయారు. దీంతో ఏమీచేయలేక సభను నిర్వహించలేదు. ఎంపిటిసి సభ్యులు బాలాజీ, హరిత సంతోష్‌రెడ్డి, ఆంజనేయులు, అనసూయ కనకరాములు, భూములు గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతి పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ ద్వారా అధిక సాంద్రత పద్ధతిలో విత్తన ఆర్ఐసిహెచ్ 929 హైబ్రిడ్ పత్తి పంటను బుధవారం తొగుట మండలం బండారుపల్లి మెట్టు వద్ద రైతులు బాలస్వామిరెడ్డి, మల్లవ్వల పంటలను ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ పరిశోధన సంచాలకులు రఘురాంరెడ్డి సందర్శించారు. వరి పంటలో రైతు సాగు చేసిన ఆర్‌టిఆర్ 1200 సన్నరకం వరి మినీ కిట్‌ను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో అధిక సాంద్రత విధానంలో పత్తి పంట దిగుబడి అంచనా వేయడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వరంగల్ సహాయ పరిశోధన సంచాలకులు ఉమారెడ్డి, తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం డిఎటిసి శాస్త్రవేత్తలు శ్రీదేవి, పల్లవి, విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి మోహన్, విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు గంగుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి

- ప్రెస్‌క్లబ్ సభ్యుల డిమాండ్




దౌల్తాబాద్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గం సాక్షి విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన అల్లాదుర్గం ఎంపిపి అనిల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాస్తావా. అని దుర్భాషలాడి విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపి అనిల్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని మండిపడ్డారు. విలేకర్లు ఏదైనా వార్త రాస్తే తప్పు ఒప్పును ఖండించాలి తప్ప విలేకర్లపై దాడులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అన్నారు. ఎంపిపి అనిల్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు సంతోష్, ప్రెస్‌క్లబ్ సభ్యులు శంభులింగం, నగేష్, భాస్కర్ గౌడ్, యాదగిరి, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం



కొండపాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మండల కేంద్రమైన కొండపాకలో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మెగా వైద్య శిభిరం నిర్వహించారు. మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో బిపి, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతోపాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలతోపాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, చర్మ సమస్యలు మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిభిరంలో 130 మందికి పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరమైన 35 మందిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. డాక్టర్లు సౌమ్య, సుమన, అవినాష్, బషీర్, శ్రీలత, సుధాకర్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- ఎంపిపి పెద్ద బాల్ లావణ్య అంజన్ గౌడ్




ములుగు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సాధారణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిదులు మంజూరు చేసిందని, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మహమ్మద్ జహంగీర్, జెడ్పిటిసి నర్సంపల్లి జయమ్మ, అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయం

- గౌరాయపల్లి పాఠశాలలో బ్యాగుల పంపిణీ
- ఫౌండేషన్ ఛైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



కొమురవెల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో పాఠశాలలోని పేద విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తామని ఫౌండేషన్ ఛైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గౌరాయపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ఎస్ఐ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు కొనసాగించాలని ఫౌండేషన్ ఛైర్మన్‌ను అభినందించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు కనసాగిస్తున్నామని, మున్ముందు నిరుపేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు భాస్కర్, కిషన్, రాజయ్య, నవీన్ కుమార్, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ రమణారెడ్డి, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మాట్ల మురళి, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రసమయి నోరు అదుపులో పెట్టుకో

- కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే ఊరుకోం



బెజ్జంకి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే ఊరుకోబోమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్‌లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ నాయకుడి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, తిరగబడుతామని హెచ్చరిస్తూ గత పది సంవత్సరాలు నువ్వు చేసిన అభివృద్ధిపై, మేము మా కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమైతే సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు నేర్పిన సంస్కారంతోనే తాము ఎమ్మెల్యేను తిట్టలేకపోతున్నామని ఎద్దేవా చేశారు. ఓడిపోతామనే భయం పట్టుకొని మతిభ్రమించి ఎమ్మెల్యే ఏం మాట్లాడుతున్నాడో తనకు అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు శానకొండ శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి రాజేందర్, బెజ్జంకి పట్టణ అధ్యక్షులు బండిపల్లి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు రంగోలి రాజు, మంద శేఖర్, ముత్తన్నపేట గ్రామ యూత్ అధ్యక్షులు సందీప్ రమేష్, నవీన్, రాములు, రవి, నాయకులు ఆపల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితోనే రోడ్డు మంజూరు

- ఎల్లారెడ్డిపేట బిటి రోడ్డుకు రూ. 1.20 కోట్లు మంజూరు
- సీఎం కేసీఆర్, మంత్రి, ఎంపి చిత్రపటాలకు పాలాభిషేకం



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో బిటి రోడ్లకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషి వల్లే నిధులు మంజూరయ్యాయని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నిధుల మంజూరు పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిటిసి ఏల్పుల స్వామి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎల్లారెడ్డిపేట ప్రధాన రోడ్డు నుండి రజక కాలనీకి, పెద్దమ్మ దేవాలయం నుండి గ్రామంలోని పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్లకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో నిధులు మంజూరుచేయడంతో గ్రామానికి మహర్ధశ వచ్చిందన్నారు. బిటి రోడ్డు కోసం రూ. 1.20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న ఎంపికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దేవునూరి పోచయ్య, ఏఎంసి డైరెక్టర్ నందారం నరేందర్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, నాయకులు మొహినొద్దీన్, భాస్కర్, ప్రవీణ్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ రథానికి రూ.1.50 లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



దుబ్బాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల రామాలయ రథానికి గతంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం రోజున ధర్మాజీపేట రామాలయ కమిటీ సభ్యులకు స్వయంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు రూ.1.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు ఆలయ రథానికి రూ.1.50 లక్షలు ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ తరుపున ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు కిష్టంగారి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, నాయకులు సాయి గౌడ్, వెంకట్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, సుంకోజి ప్రవీణ్, రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, నిహాల్, శ్రీనివాస్, సుంకోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న గుట్టపై త్రిశూలం ఢమరుకం నిర్మాణ పనులు

- భూమిపూజ చేసిన ఆలయ ఛైర్మన్, ఆలయ అధికారి
- నేటితో ముగిసిన మల్లన్న ఆలయ ఛైర్మన్ పదవీకాలం




కొమురవెల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ పదవి గత సంవత్సర సెప్టెంబర్ నెలతో మొదలుకొని నేటి వరకు సంవత్సరం కడవు వరకు కాలం ముగిసింది. అదేవిధంగా బుధవారం రోజున కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి గుట్టపై త్రిశూలం, ఢమరుకం నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గీస బిక్షపతి మాట్లాడుతూ మల్లన్న ఆలయంలో మల్లికార్జున స్వామి దీవెనలతో, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు ఛైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించారన్నారు. రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్నాను. అలాగే మందిరంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నాకు ఎంతో సహకరించారని, మీ అందరి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలివేరు సిద్ధప్ప, ఆలయ ఏఈఓ వైరాగ్యం అంజయ్య, గంగాపురం శ్రీనివాస్, సూపరింటెండెంట్ నేల శేఖర్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, పూజారులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శ



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తొగుట మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ పులిగారి లక్ష్మణ్ మాతృమూర్తి నర్సమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. లక్ష్మణ్‌ను ఓదార్చి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి బాలకిష్టయ్య సోమవారం ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో రైతుబంధు కమిటీ మండల సభ్యులు డబ్బికారి పెంటోజి, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ల పర్శరాములు, నాయకులు పాత్కుల బాలయ్య, ఎర్రోళ్ల చంద్రం, బెజ్జనమైన శ్రీనివాస్, రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిటి బిక్షపతి, నాయకులు డీలర్ మల్లేశం, నాగరాజు, వెంకటేష్, పోచయ్య, అంకుశం, సుతారి రాంబాబు, డా. కుమార్, నర్సింలు, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

## గొడుగు నర్సింలును పరామర్శించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తొగుట మండలం లింగంపేట గ్రామంలో గొడుగు నర్సింలుకు ప్రమాదవశాత్తు కాలికి గాయమైంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం నర్సింలును పరామర్శించారు. ప్రమాదం జరిగిన ఘటనపై ఆ రా తీసి వైద్యుల సలహాలు పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపిపి గాంధారి నరేందర్‌రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కంస్వామి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులర్, సోషలిస్ట్ పదాలు ఎక్కడ?



## మహిళా బిల్లుపైనా పార్లమెంట్‌లో వాడివేడి చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 : నూతన పార్లమెంట్ భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమకు ఇచ్చిన రాజ్యాంగం కాపీలలో 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలు కనిపించడం లేదని కాంగ్రెస్ లోక్ సభాపక్షనేత అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. 1976లో రాజ్యాంగ సవరణ చేసి ఈ పదాలను చేర్చినట్లు గుర్తు చేసిన అధీర్.. వాటిని తమకు ఇచ్చిన కాపీలలో ఎందుకు పొందుపర్చలేదని ప్రశ్నించారు. ఇది రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న ప్రయత్నమేనని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ సైతం ఈ విషయంపై స్పందించారు. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు కనిపించడం లేదని చెప్పారు. మరోవైపు, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ఈ విషయంపై బీజేపీ సర్కారు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. 'ఇదెలా జరుగుతుంది మనసులో ఏది ఉంటే.. అదే మన చేతల్లో కనిపిస్తుంది. ఇప్పుడు రాజ్యాంగ పీఠికను మార్చేశారు. చాలా ముఖ్యమైన సోషలిస్ట్, సెక్యులర్ పదాలను కనిపించకుండా చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్పష్టమైన సందేశమిది. ఇది దురదష్టకరం' అని కేసీ వేణుగోపాల్ అన్నారు. సీపీఐ నేత బినోయ్ విశ్వం సైతం ఈ రెండు పదాలను విస్మరించడంపై తీవ్రంగా స్పందించారు. వాటిని లేకుండా రాజ్యాంగ కాపీలు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. ఇది నేరపూరిత చర్య అని విమర్శించారు. అయితే, ఈ విషయంపై స్పందించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్.. రాజ్యాంగం అసలైన వెర్షన్ కాపీలను సభ్యులకు ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలను రాజ్యాంగ సవరణ చేసి తర్వాత చేర్చారని అన్నారు. 'ఇవి (తాజాగా పంపిణీ చేసిన రాజ్యాంగం కాపీలు) అసలైన పీఠిక ఆధారంగా ఉన్నాయి. ఆ తర్వాత సవరణలు జరిగాయి' అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై వాడివేడి చర్చ సందర్భంగా బుధవారం మహిళా ఎంపీల పేలుడు ప్రసంగాలతో కొత్త పార్లమెంట్ ప్రతిధ్వనించింది. మాజీ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్‌సీపీకి చెందిన సుప్రియా సూలే మహిళలను గౌరవించడంలో విఫలమయ్యారని ప్రభుత్వంపై విరుచుకుపడగా.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ స్పందిస్తూ ప్రభుత్వం మహిళలను లెక్కించిందని, గౌరవించిందని ప్రకటించారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తున్న ఈ బిల్లుపై చర్చ కోసం సోనియా గాంధీ ఏడు గంటల సమయం కేటాయించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తాం అని ప్రకటించారు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ.. వంటిల్లు నుంచి ప్రపంచవేదికల వరకు భారత మహిళల పాత్ర ఎంతో ఉందన్న ఆమె.. మహిళలు వారి స్వార్థం గురించి ఏనాడూ ఆలోచించరని తెలిపారు.. స్వాతంత్ర్య పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని కొనియాడారు.. ఆధునిక భారత నిర్మాణంలో పురుషులతో కలిసి మహిళలు పోరాడారు.. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు రాజీవ్ గాంధీ అందించారని గుర్తుచేశారు.. పీవీ నరసింహారావు నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ రిజర్వేషన్లను అమలుచేసిందన్న ఆమె.. అందువల్లే ఈ రోజు దేశంలో 15 లక్షల మంది మహిళలు అధికారాన్ని



దక్కించుకున్నారని తెలిపారు. ఈ బిల్లుకు కాంగ్రెస్ పార్టీని సమర్థిస్తోందని స్పష్టం చేశారు. సరోజిని నాయుడు, సుచేత కపలానీ, అరుణ్ అసఫ్ అలీ, విజయలక్ష్మి పండిత్ వంటి వారెందరో దేశం కోసం పోరాడారంటూ స్మరించుకున్నారు సోనియా గాంధీ.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ బుధవారం లోక్‌సభలో పార్టీ చర్చకు నాయకత్వం వహించారు. లోక్‌సభలో బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లు కింద ఓబీసీ, ఎస్సీ కోటా డిమాండ్ చేయడంతో బీజేపీ, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నెలకొంది. భారతీయ మహిళల త్యాగాలు, విజయాలను ప్రస్తావించిన సోనియా గాంధీ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ప్రవేశపెట్టినందుకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘనత వహించారని గుర్తుచేశారు. వీలైనంత త్వరగా బిల్లును అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందని, మహిళా రిజర్వేషన్ బిల్లులో షెడ్యూల్డ్ కులాలు, ఓబీసీలకు తక్షణమే కుల గణన, కోటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు సోనియా గాంధీ.. బీజేపీకి చెందిన నిషికాంత్ దూబే ఈ డిమాండ్‌ను బిల్లు నుంచి మళ్లించడానికి, మహిళా బిల్లుకు క్రెడిట్ కొట్టే ప్రయత్నంగా అభివర్ణించారు. ఓబీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ గతంలో ఎన్నడూ మాట్లాడలేదని, రాజకీయ కోణాల కోసం ఇప్పుడు ఈ కొత్త అంశాలు తెరపైకి తెస్తున్నాయని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి డీఎంకే నాయకురాలు కనిమొళి బుధవారం లోక్‌సభలో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు రిజర్వేషన్లకు సంబంధించినది కాదని, పక్షపాతం, అన్యాయాన్ని తొలగించే చర్య అని అన్నారు. మహిళలకు సమాన గౌరవం కావాలని అన్నారు. ఈ బిల్లు అమలయ్యే వరకు ఎంతకాలం వేచి చూడాలని ఆయన అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు 'నారీ శక్తి వందన్ అధినియం'పై జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ల అమలుపై ప్రభావం చూపేందుకే బిల్లులో 'డీలిమిటేషన్ తర్వాత' అనే క్లాజును తొలగించాలని.. మితిమీరిన జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు.బిల్లులో ప్రతిపాదించిన లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత మాత్రమే అమలు చేయబడతాయి.ఈ బిల్లును అమలు చేసేందుకు ఎంతకాలం వేచి చూడాలని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దీన్ని సులభంగా అమలు చేయవచ్చు. ఈ బిల్లు రిజర్వేషన్ కాదని, పక్షపాతం, అన్యాయాన్ని తొలగించే చర్య అని మీరు అర్థం చేసుకోవాలన్నారు.టోకెనిజం రాజకీయాలు ఆలోచనల రాజకీయంగా మారాలని ఆమె ఉద్ఘాటించారు. ఈ బిల్లుకు 'నారీ శక్తి వందన్ చట్టం' అని పేరు పెట్టారు. మాకు సెల్యూట్ చేయడం ఆపండి. మాకు నమస్కారం అక్కర్లేదు, పీఠాలు వేయకూడదు, పూజలు చేయకూడదు సమానంగా గౌరవించాలని



ఆమె అన్నారు. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత చాలా బలమైన మహిళ అని ఒప్పుకోవడానికి ఎలాంటి సంకోచం లేదని కనిమొళి అన్నారు. తమిళనాడులో డీఎంకే ప్రత్యర్థి అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి ప్రతిపక్ష నేతలు కచ్చితంగా బిల్లుకు మద్దతు ఇస్తున్నారు కానీ బీజేపీపై దాడికి వెనుకాడడం లేదు. ఎన్‌సీపీ ఎంపీ, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే బీజేపీపై మాటల దాడి చేశారు. బీజేపీ మహిళల పట్ల తప్పుగా ఆలోచిస్తోందని ఆరోపించారు. ఇది బీజేపీ మాత్రమేనని, ఇంటికి వెళ్లి భోజనం వండమని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాతో చెప్పారని అన్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే వ్యాఖ్యలపై సుప్రియా సూలే స్పందించారు. పార్లమెంట్‌లో బిల్లుపై చర్చ సందర్భంగా దూబే మాట్లాడుతూ మహిళలను కించపరిచే, కించపరిచే మాటలు మాట్లాడే వారికి భారతదేశం అనుకూలంగా ఉందని అన్నారు. 2010లో యూపీఏ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని పేర్కొన్న సోనియా గాంధీపై కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ విరుచుకుపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు యూపీఏ హయాంలోనిదేనని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గట్టిగా స్పందించారు. సోనియా పేరు ఎత్తకుండానే విమర్శల వర్షం కురిపించారు. 2010లో బిల్లు తీసుకొచ్చిన వాళ్లు దాన్ని ఎందుకు పాస్ చేయలేకపోయారని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం ''ఇది మా బిల్లు'' అని చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మతపరమైన కోటాలు అడుగుతూ కాంగ్రెస్ దేశాన్నితప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇలా మహిళా రిజర్వేషన్ బిల్‌పై ఎన్నో వాదోపవాదాలు జరిగాయి. ఇదిలా ఉంటే అమిత్ షా చర్చ సమయంలో కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడేందుకు లేచినిలబడిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేను కాంగ్రెస్ నేత రధీర్ రంజన్ చౌదరీ అడ్డుకోవడంతో ఒక్కసారిగా గందరగోళం ఏర్పడింది. నారీ శక్తి వందన్ అధినియంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడిన తర్వాత బీజేపీ తరుపున నిశికాంత్ దూబే మాట్లాడేందుకు నిలబడ్డారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఎంపీ అధీర రంజన్ చౌదరీ మహిళా ఎంపీని నామినేట్ చేయాలని పట్టుబట్టడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది.దీంతో అమిత్ షా జోక్యం చేసుకున్నారు. కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. తొలుత తనను మాట్లాడిలేనందుకు ఆయన అసూయగా ఉన్నారని కౌంటర్ ఇచ్చారు. 'నేను అధీర్ జీని అదగాలను కుంటున్నాను, మహిళలు మాత్రమే మహిళల గురించి శ్రద్ధ చూపిస్తారా.. మహిళల గురించి పురుషులు మాట్లాడకూడదా.. మీరు ఎలాంటి సమాజాన్ని నిర్మించాలని అనుకుంటున్నారు.. మహిళా సంక్షేమంపై సోదరుడు ఒక అడుగు ముందుకేయాలి అనేది మన దేశ సంప్రదాయం. మహిళా సంక్షేమం గురించి ఆలోచించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.మరి నిషికాంత్ జీ మా వైపు నుండి మాట్లాడటానికి లేచి నిలబడితే, అతని (చౌదరి) అభ్యంతరం ఏమిటి బహుశా అతనికి మొదట మాట్లాడే అవకాశం రాకపోవటం వల్ల, అతను కొంచెం అసూయపడుతున్నాడు' అంటూ అమిత్ షా విమర్శలు గుప్పించారు.



## రాజీవ్ గాంధీ కల నెరవేరింది

● సోనియా గాంధీ

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ దీనిపై చర్చను మొదలుపెట్టి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఈ నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సమర్థిస్తోంది. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం. ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు. కానీ, అది రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఆ తర్వాత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లును అమల్లోకి తీసుకురాగలిగింది. దాని ఫలితమే, స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిధ్యం వహించగలిగారు అని సోనియా గాంధీ తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. అయితే, కొన్ని ఆందోళనలు కూడా ఉన్నాయి. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంతకాలం వేచిచూడాలి? ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి. చట్టం సమర్థ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి అని సోనియా గాంధీ కోరారు.

## బిల్లు పాస్

(మొదటిపేజీ తరువాయి)

చర్చ జరిగింది. దాదాపు ఎనిమిది గంటలపాటు చర్చ అనంతరం.. న్యాయశాఖ మంత్రి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. 454 మంది ఎంపీలు అనుకూలంగా.. ఇద్దరు వ్యతిరేకంగా ఓటేశారు. దీంతో చారిత్రాత్మక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై సభలో డిస్కషన్స్ జరగగా.. దాదాపు 60 మంది ఎంపీలు మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్టీలు తమ స్టాండ్‌ను వెల్లడించాయి. బిల్లు అసంపూర్తిగా ఉందని విపక్షాలు విమర్శించగా.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సభలో సమాధానమిచ్చారు. అనంతరం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు వర్తించదని స్పష్టం చేశారు. 2024 ఎన్నికలు జరిగిన వెంటనే జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ చేపడతామని తెలిపారు. అనంతరం మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్ సభలో ఓటింగ్ జరిగింది.

**మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్..**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందజేశారు. అనంతరం ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోకసభ సెక్రటరీ జనరల్ వారికి వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపినట్లయితే 'ఎస్' అని ఆకుపచ్చ స్లిప్పుపై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపు స్లిప్పుపై 'నో' అని రాయాలని చెప్పారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. రాజ్యాంగ సవరణ కూడా ఉండటంతో మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ చేపట్టారు. ఓటింగ్‌కు కొద్దిసేపటి ముందు ప్రధాని మోదీ సభలోకి వచ్చారు.

**గురువారం రాజ్యసభకు..**

లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు మరుసటి రోజు (సెప్టెంబర్ 21)న రాజ్యసభ ముందుకు రానుంది. విపక్షాలు కూడా ఈ బిల్లుకు మద్దతు తెలుపుతుండటంతో అక్కడ సైతం ఇది ఆమోదం పొందడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఈ బిల్లు ఉభయ సభల ఆమోదం పొందితే.. మూడు దశాబ్దాల ప్రయత్నం చివరకు ఫలించినట్లు అవుతుంది.

## మహిళా బిల్లుకు పూర్తి మద్దతు: రాహుల్



మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ మద్దతు ఉంటుందని, అయితే, బిల్లులో ఓబీసీ కోటా అమలు చేయాలని తాము కోరుకుంటున్నామని కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుపై చర్చలో ఆయన పాల్గొంటూ మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. భారత ప్రభుత్వంలోని సెక్రటరీల నియామకాల్లో ఓబీసీలను మోదీ సర్కార్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. జీఓఐలో 90 మంది సెక్రటరీలు ఉండగా, అందులో ఓబీసీలు ముగ్గురేనని, ఓబీసీ సెక్రటరీలు లేకపోవడం ఆ సామాజికవర్గాన్ని అమానించడమేనని, ఈ పరిస్థితిని ప్రభుత్వ మార్చాలని సూచించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణం ఆమోదించి, అమలు చేయాలని కేంద్రాన్ని రాహుల్ కోరారు. నియోజకవర్గాల పునర్విభజన, జనగణనను ఆ తర్వాత చేపట్టవచ్చని, బిల్లు అమలు చేయడానికి వాటి అవసరం లేదని అన్నారు. కులగణన లెక్కలను బహిరంగం చేయాలని కేంద్రానికి సవాలు విసిరారు. మీరు ఆ గణాంకాలను బయటపెట్టండి. లేకుంటే ఆ పని కాంగ్రెస్ చేస్తుందని రాహుల్ స్పష్టం చేశారు. దీనికి ముందు, లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పాల్గొంటూ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతిస్తున్నట్టు తెలిపారు. వెంటనే బిల్లును అమల్లోకి తీసుకురావాలని, లేదంటే మహిళలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, చట్టం సమర్థ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలని సోనియాగాంధీ కోరారు.

## మహిళా బిల్లుపై మోడీకి చిత్తశుద్ధి లేదు

● బీహార్ సీఎం నితీశ్ కుమార్ వ్యాఖ్య



పాట్నా, సెప్టెంబర్ 20 : మహిళా రిజర్వేషన్ బిల్లును మోడీ ప్రభుత్వం అమలు చేయదు అని బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆరోపించారు. దీనిపై చిత్తశుద్ధి లేదన్నారు. దశాబ్దాల తరబడి వేచి ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఎట్టకేలకు మోడీ ప్రభుత్వం లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై బుధ వారం సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా బుధవారం పాట్నాలో నితీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే మోడీ ప్రభుత్వం ఈ బిల్లుకు తీసుకొచ్చింది. మహిళా రిజర్వేషన్ బిల్లును వారు అమలు చేయరు. వారు అలా చేయాలను కుంటే దానిని ముందే చేసి ఉండేవారు. మహిళా రిజర్వేషన్ అవసరమని, మేము మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నాం. దాన్ని అమలు చేయడం లేదు. కులాల వారీగా జనాభా గణన చేయాలని మేం వారికి చెప్పాం. ఈ విషయాన్నే డిమాండ్ చేశాం.' అని ఆయన అన్నారు.

## మహిళా బిల్లు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా..


● ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 : మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో బుధవారవారం జరిగిన చర్చలో ఎస్పీ నేత డింపుల్ యాదవ్ మోదీ సర్కార్‌ను నిలదీశారు. మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. పదేండ్లుగా ఎన్నడూ లేనిది ప్రభుత్వానికి ఇప్పుడు హఠాత్తుగా మహిళలు ఎందుకు గుర్తుకువచ్చారని ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే మోదీ సర్కార్‌కు మహిళలు గుర్తుకు వచ్చారని ఎద్దేవా చేశారు. కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యాన్ని ఎత్తిచూపుతూ మోదీ సర్కార్‌కు ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. 2010లో కాంగ్రెస్ తీసుకువచ్చిన మహిళా బిల్లు తక్షణ అమలుకు ఉద్దేశించినదయితే, 2023 మహిళా బిల్లు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనంతరం అమలుకు నోచుకుంటుందని ఇరు బిల్లులను పోల్చుతూ జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. 2010 మహిళా బిల్లు ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేసేందుకు ముందుకు తీసుకువచ్చామని వివరించారు. అయితే 2023 బిల్లును జనగణన, డీలిమిటేషన్‌కు ముడిపెడుతూ అమలులో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా బిల్లులో నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడంతో ఈ ప్రక్రియ క్లిష్టంగా మారిందని జైరాం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే జనగణన, డీలిమిటేషన్‌ను చేపడతారా అని ఆయన విస్మయం వ్యక్తం చేశారు.


## 181 మంది మహిళలు వస్తారు

● బీజేపీ ఎంపీ హేమమాలిని



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 : చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాను మద్దతిస్తున్నట్లు బీజేపీ ఎంపీ హేమమాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల కోసం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయంతో సెప్టెంబరు 19 చారిత్రాత్మక రోజుగా మారింది. నూతన పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ఈ మొదటి బిల్లు త్వరలోనే ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నాం. ప్రస్తుతం 81 మంది మహిళా ఎంపీలున్నారు. ఈ బిల్లు తర్వాత మా సంఖ్య దాదాపు 181 అవుతుంది. దీంతో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతుంది. మహిళలకు ఆకాశమే హద్దు. కాబట్టి మరింత ఉత్సాహంతో ప్రజా జీవితంలో పని చేసేందుకు వారు ముందుకు రావాలి అంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన ఇద్దరు ఎంపీలు



బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా రెండు ఓట్లు పోలయ్యాయి. లోక్‌సభలోని 545 మంది ఎంపీలకు గానూ 456 మంది సభకు హాజరై ఓటు వేశారు. అంతకు ముందు బిల్లు అసంపూర్తిగా ఉందని విపక్షాలు లోక్సభ నుంచి వాకౌట్ చేయగా.. ఆ తర్వాత స్లిప్పుల ద్వారా ఓటింగ్ను ప్రారంభించారు. ఓటేసిన 456 మంది లోక్సభ సభ్యులలో 454 మంది మద్దతుగా ఓటు వేయగా.. ఇద్దరు మాత్రమే వ్యతిరేకంగా ఓటు వేశారు. ఆ ఇద్దరు ఎంపీలు ఎంఐఎం పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం. ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు ఔరంగాబాద్/ఛత్రపతి శంభాజీనగర్ ఎంపీ ఇంతియాజ్ జలీల్ వ్యతిరేకంగా ఓటు వేశారు. మహిళల రిజర్వేషన్లలో మహిళలకు కోటా లేకపోవడంతో వీరు ఈ బిల్లును వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ఇది కేవలం సవర్ణ మహిళల (అగ్రకుల మహిళలు) కోసమే ప్రవేశపెట్టిన బిల్లుగా అభివర్ణించారు. ఓబీసీ మహిళలకు, మహిళా కోటాలో రిజర్వేషన్ ఇవ్వనందుకు కేంద్రం తీరును తప్పుపట్టారు. ఎంఐఎం ఈ బిల్లును వ్యతిరేకిస్తుందని చెప్పారు. హిందూ మెజారిటీ, జాతీయవాదం పెరగడం హిందూ ఓటు బ్యాంకు ఏర్పడటం, ముస్లిం ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందని, అది మరింగా తగ్గుతుందని మాకు తెలుసంటూ వ్యాఖ్యానించారు.

# వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

● 10.13వ వార్డులలో అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20, మనంన్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలోని పలు వార్డులలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. 3వ రోజు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో గణేష్ ఉత్సవాల్లో భాగంగా రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ. హరికష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొని మహ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని సీఐ రామలింగారెడ్డి తెలిపారు. శాంతియుతంగా పండుగ వాతావరణంలో అందరూ సోదర భావంతో పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండా ఫణికుమారి రామిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సింగిల్ విండో చైర్మన్ యరగాని శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము



శ్రీనివాస్, జక్కుల శంభయ్య, చిలకబత్తిన సౌజన్య ధనుంజయ, కేఎల్ ఎన్‌రావు, అట్లూరి మంజుల హరిబాబు, వీర్లపాటి గాయత్రిబాస్కర్, యడ్ల విజయ్, యరగాని గుర్వయ్య, 10 వార్డు సభ్యులు దేవరం పురుషోత్తం రెడ్డి, పుల్లారెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కంచెర్ల బాబుల్‌రెడ్డి, ధూళిపాల శ్రీనివాస్‌రావు, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు. 13 వార్డులో... పట్టణంలోని 13వ వార్డులోనిబైపాస్‌రోడ్డునందు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ తేజవత్ రాజనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వరయూత్ కమిటీ సభ్యులు కోల వెంకటేష్, నాగార్జున, సైదులు, కంచరకుంట్ల శ్రీను, పులిపాటి శ్రీను, మేరుగ వీరబాబాబు, వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20, మనంన్యూస్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు హుజూర్‌నగర్ మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మాదాసు గోపి ఆధ్వర్యంలో మిర్యాలగూడ చౌరస్తాలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసు గోపి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల లోపే ఎస్సీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో పెడతామని చెప్పి మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసిందని కావున వెంటనే ఎస్సీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్‌పీఎస్ ఆద్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమించడం జరుగుతుందని, ప్రాణాత్యాగాలకై వెనకాడేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మహేష్, ఆంజనేయులు, శశి, యాకోబ్, నితిన్, మనోజ్, లక్కి, తదితరులు పాల్గొన్నారు.

## వట్టె జానయ్యపై కేసులు ఎత్తివేయాలి : బిసి మహిళా సంఘం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: వట్టె జానయ్య యాదవ్‌పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని బిసి మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ దీపిక బిల్లా, రాష్ట్ర జనరల్ సెక్రటరీ జ్యోతియాదవ్‌లు అన్నారు. బుధవారం జానయ్య నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన జానయ్యపై కక్ష సాధింపు ధోరణితో అక్రమ కేసులను వెలికితీసి పెట్టడం సమంజసం కాదని అన్నారు. బిసికి చెందిన నాయకుడిగా టికెట్ ఆశించడంతోనే మంత్రి ఈ కుట్రను పన్నాడన్నారు. 9 ఏళ్లుగా లేని అక్రమాలు ఎమ్మెల్యే టికెట్ అడగడంతోనే వచ్చిందాని విమర్శించారు. బహుజనవాదం ఎత్తుకోగానే రాత్రికి రాత్రే 71కి పైగా కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. జానయ్యయాదవ్ ఆచూకి మంత్రి జగదీష్‌రెడ్డికి తెలుసునని, ఆయన ఎక్కడున్న కుటుంబానికి అప్పగించి, కుటుంబంలో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. వట్టె జానయ్యపై పెట్టిన కేసులన్ని ఎత్తివేయాలని అంతవరకు బిసి మహిళా సంఘం ఆయనకు అండగా ఉంటుందని, అంతవరకు నిరంతరం పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వైస్ ప్రసిడెంట్ మంజుల గౌడ్, శిరీష, నాయకురాళ్లు శైలజ, మహేశ్వరీ, అనిత, విజయ, సంధ్యారాణి తదితరులు పాల్గోన్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పేట్ల హర్షం

● ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20, మనంన్యూస్: ఎన్నో దశాబ్దాలుగా మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం ఎదురు చూస్తున్న వేళ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదం తెలపడం పట్ల యావత్ మహిళ లోకం హర్షం వ్యక్తం చేస్తుందని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌లకై ఎమ్మెల్సీ కవిత చేసిన పోరాటం అభినందనీయమని, పార్లమెంట్‌లో బిల్లు తేవడాన్ని హర్షిస్తూ బుధవారం ఎమ్మెల్సీ కవితను కలిసి లీలావతి ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు మహిళ బిల్లుకు ఆమోదం తెలిపి వచ్చే ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్ రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్ పల్లె ఈరమణి, హైదారాబాద్ జీహెచ్‌ఎంసీ అధ్యక్షురాలు కల్పనదత్త,



సుప్రభా హత్వర్, మొహమ్మద్ హబీబునిస, తదితరులు పాల్గొన్నారు.

## ఆభా హెల్త్‌కార్డుతో రూ. 5లక్షల ఆరోగ్యభీమా

● మండల వైద్యాధికారి డా. సన



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20, మనంన్యూస్: పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్య మేళా స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. సన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మానవ జీవన శైలిలో ఆహార నియమాలు పాటించి మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ప్రతిఒక్కరూ అయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఆరోగ్య శ్రీ ) కార్డును మీ పరిధిలోని ఆశ కార్యకర్త ద్వారా ఆన్లైన్ చేసుకుని పొందాలన్నారు. ఆభా హెల్త్ కార్డు ద్వారా 1650రకాల వ్యాదులకు రూ. 5లక్షల ఆరోగ్య భీమా పొందవచ్చు అన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రశాంత్, సీహెచ్‌వో పద్మ, పీహెచ్‌ఎన్ నూర్జహాన్‌బేగం, ఇందిరాల రామకృష్ణ, మాధవి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలి



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు దైవ భక్తిని ఆలవర్చుకోవాలని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం అర్వపల్లిలోని గుడిబజార్‌లో వినాయ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని దానల కన్న అన్నదానం గొప్పదన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు దావుల గోపాల్, సుంకరి వెంకన్న, సాయిని యాగానందం, అరిగె నాగరాజు, కమిటీ సభ్యులు భాషబోయిన యల్లయ్య, కనుకు మల్లేష్, బరికే శ్రీను, వెంకన్న, శ్రీనివాస్, యాదగిరి, సాయి, సందీప్, నరేష్, సైదులు, సుదర్శన్, హరీష్, సతీష్ పాల్గొన్నారు.

## దశాబ్దాల తరబడి దోపిడి



తిరుమలగిరి సెప్టెంబర్ 20, మనం న్యూస్: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావోస్తున్న నేటికి ఎస్సీ రిజర్వేషన్ ఉమ్మడిగా కొనసాగడం వల్ల దశాబ్దాల తరబడి ఏకపక్షంగా దోపిడికి గురవుతున్నామని ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ కోటాలో ఎవరి వాటను వారికి న్యాయబద్ధంగా అందాలని, గత 30 ఏళ్లుగా అనేక వేదీకలపై మాట్లాడి, మద్దతు పలికి లేఖలు రాసి, తీర్మానాలు చేసి, కమీషన్లు వేసి, వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామని బిజెపి అధికారంలో ఉండి కాలపయాపన చేస్తుందని, సత్వరమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ మాదిగ, ఉపకులాల చిరకాల ఆకాంక్షను సాకారం చేసేలా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు ప్రధానమంత్రికి లేఖలు రాసి, పార్లమెంట్ సమావేశంలో లేవనేత్తాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇన్‌చార్జ్ పడిశాల ప్రశాంత్, ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను, చంద్రయ్య, సోమేశ్, యాదగిరి, అనిల్, నరసింహ, సోమయ్య, దయాకర్, చింటు తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి చిల్లర రాజకీయాలు మానుకోవాలి

● ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

ఎల్బీనగర్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): బిజెపి చిల్లర,ప్లెక్సీ ల రాజకీయాలు మానుకోవాలి అని మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. బుధవారం ఆర్కే పురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ శర్మ మాట్లాడుతూ బీజేపీ వాళ్ళు కుల్లు,కుతంత్ర, ప్లెక్సీ ల రాజకీయాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.జి హెచ్‌ఎంసి అధికారులు ప్లెక్సీలు తొలగిస్తే మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ఏం సంబంధం అని అన్నారు. అందెల శ్రీరాములు యాదవ్ అవగాహన లేక మాట్లాడుతున్నాడని జిహెచ్‌ఎంసి అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టిన ప్లెక్సీ లకు కూడా చలాన్లు విధించారని అన్నారు.మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్లెక్సీలు తొలగించాలి అనుకుంటే మి బిజెపి ప్లెక్సీ లు ఒక్కటి అయిన ఉండేవా అని ప్రశ్నించారు. పాదయాత్ర పేరుతో కాలనీలు తిరుగుతూ నాయకులకు, ప్రజలకు ఇష్టం లేకున్నా బిజెపి కండువాలు కప్పి సోషల్ మీడియాలో వారి ని బదనం చేసే కార్యక్రమాలు చేస్తున్నారని దూయ బట్టారు.. ఆర్కేపురం డివిజన్లో బిజెపి పార్టీ ఎనిమిదేళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిందా అని ప్రశ్నించారు. ప్లెక్సీల కోసం జిహెచ్‌ఎంసి ఎదుట ధర్నా చేశారు కానీ సమస్యలపై ఏనాడైనా ధర్నా చేశారా అని అన్నారు. సబితా ఇం ద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధి నీ,వస్తున్న ప్రజాదరణ ను ఓర్వలేక నే ప్లెక్సీ రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. ఎన్నికల ముందు గుండాలను, రౌడీలను తీసుకువచ్చి దౌర్జన్యం చేస్తూ రాజకీయం చేయడం బిజెపికి అలవాటుగా మారిందన్నారు. బిజెపి వాళ్లే రౌడీ రాజకీయం, అధికార దుర్వినియోగం చేస్తూ మాపై నిందలు వేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తు న్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి వివరిస్తూ ముందుకు పోవాలి అని ,విద్వేష రాజకీయాలుకు పోవద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిరంతరం మాకు సూచిస్తారు అని తెలిపారు.

ఇప్పటికీ అయిన బీజేపీ రౌడీ, గుండా రాజకీయాలు మానుకోవాలి అని లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల న గేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మంత్రి రవీందర్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ దుబ్బాక శేఖర్, నియోజక వర్గ ఉద్యమ కారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్ రామాచారి, కొండ్ర శ్రీని వాస్, లింగ స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎస్కే మహమ్మద్, ముచింతల జగన్, శ్రీమాన్ నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ, వల్లూరి రమేష్, సోమేశ్వర రావు, అల్లావుద్దీన్ పటేల్, షఫీ, పాషా, మైసయ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: రాబోయే ఎన్ని కల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పేట నియోజకవర్గం ఆత్మకూర్‌ఎస్ మండల పరిధిలోని మా న్యాతండాకు చెందిన పలువురు వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదారబాద్‌లో అగ్రనాయకుల బహిరంగ సభ విజయవంతం కావడంతో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిసి వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌కు ఆకర్షితులు అవు తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చిలుముల గోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## గణేషుడి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 20, మనం న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని 45వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నధానం మహాధానమని, ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు. ఇంటింటికి మట్టి విగ్రహాలను పంపిణి చేసినట్లు తెలిపారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ సలీం, నాగరాజు, ఉమారాణి, శ్రీనివాస్ బిక్షం, సాలయ్య పాల్గోన్నారు.

## మా ఉద్యోగాలు మాకే కావాలి




సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 20, మనం న్యూస్: యువత మా ఉద్యోగాలు మాకే కావాలని ఏళ్లతరబడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో వారి ఆశలు అడిఆశలు అయ్యాయని పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోని మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులను పూర్తిగా మర్చిపోయి మోసం చేసిందని, నోటిఫికేషన్‌ల కోసం ఎదురుచూస్తున్న 5 లక్షల మందిపైగా ఉన్న అభ్యర్థులకు కంటితుడుపు చర్యగా కేవలం 5వేల పోస్టులు ప్రకటించి చేతులు దులుపుకుందని విమర్శించారు. నిరుద్యోగులపై, విద్యార్థులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే డీఎస్సీ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు మరికంటి హరీష్, పృధ్వీరాజ్, వెంకట్, గుణ, రాకేష్, తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



గరిడేపల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలని డా. జెల్లా సత్యనారాయణ అన్నారు. మండల రిదిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళలకు సామాజిక అంశాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్‌కి చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొ. జెల్లా సత్యనారాయణ మాట్లాడుతున్న బీఎస్సీ డిగ్రీ కోర్స్ ద్వారా కలిగే ప్రయోజనాలు, సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి అంశాలపై వారికి అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో కేవికే ప్రోగ్రాం కోఆర్డినేట్ లవకుమార్, ప్రొ. విజయలక్ష్మి, దూపాడు సర్పంచ్ నాగేశ్వర్‌రావు, సీడీపీవో మల్లేశ్వరి, శాస్త్రవేత్తలు చల్లా లక్ష్మి, శ్రీదేవి, ఆసీపాజహాన్, కేవికే శాస్త్రవేత్తలు సుగంధి, కిరణ్, ఆదర్శ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన విహెచ్‌పి బృందం



కరీంనగర్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను విశ్వహిందూ పరిషత్ ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా నాయకులు మండపం వద్ద పూజలు నిర్వహించి మండపాల నిర్వాహకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలోని ప్రథమ వినాయకుడు ఒకటో నెంబర్ పాత బజార్‌లోని వినాయక మండపం వద్ద వారితో సమావేశం నిర్వహించి నిమజ్జనం సందర్భంగా కావలసిన వసతులు, లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని మంటపాల దగ్గరికి నిర్వాహకులతోని సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండప నిర్వాహకులు తెలిపిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించే దిశగా చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది, ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం రోజున అందరూ సహకరించాలని ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తేవాలని, అందుబాటులో ఉన్న పోలీస్ సిబ్బందికి కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. నగరంలో మూడు రోజులు అన్ని మండపాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వ తేదీన సమయం మించిపోకుండా అందరూ వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, భజరంగ్‌దళ్ సంయోజక్ కనమల్ల శంకర్, నగర అధ్యక్షులు ఎనగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర కులస్థులకు ఉచిత కరెంట్ వెనక్కి తీసుకోవాలి

- సెలూన్ రంగంలో ఇతరులను ప్రోత్సహించడం సరికాదు
- నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్

పెద్దపల్లి, సెప్టెంబర్ 20, (మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులస్థులను ఉచిత కరెంట్ వెనక్కి తీసుకోవాలని, సెలూన్ రంగంలో ఇతర కులస్తులను ప్రోత్సహించడం సరికాదని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు పరమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరుస్తున్న నాయి బ్రాహ్మణులు, రజకుల షాపులకు ఇచ్చే 250యూనిట్లు ఉచిత కరెంటును రాష్ట్ర రాజధానిలో ఇతర మతస్తులు నడిపించే దోబీ ఘాట్లు, సెలూన్లకు కూడా ఉచిత కరెంటు పథకాన్ని వర్తింప జేయడం నాయి బ్రాహ్మణులు, రజకుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పుకునే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు ఒక్కతాటిపైకి వచ్చికుల ఐక్యతను చాటి మన సమస్యలను పరిష్కరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన కులవృత్తిని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సెలూన్, దొభి ఘాట్ల నిర్వహణలో ఇతర కుల, మతస్థులు చేయకుండా ఉచిత కరెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా షాపులు బంద్ చేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## నేడు 8 వాహనాల వేలం నిర్వహణ

- ఎక్సైజ్ శాఖ సిఐ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి, సెప్టెంబర్ 20, (మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని బండారికుంట ఎక్సైజ్ స్టేషన్‌లో 21వ తేది గురువారం 8వాహనాలను వేలం వేస్తున్నామని ఎక్సైజ్ శాఖ సిఐ ఎం. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా నేరం క్రింద పట్టుబడిన 8వాహనాలను వేలం వేస్తున్నామని, ఆసక్తిగల వారు గురువారం ఉదయం 10.30గంటలకు స్థానిక బండారికుంటలోని ఎక్సైజ్ స్టేషన్ వద్దకు హాజరుకావాలని తెలిపారు. వేలం వేసే 8వాహనాలలో ఒక ఆటో, రెండు హీరోహోండా స్ప్రెండర్, ఒక హీరో హోండా ప్యాషన్ ప్రో, 3టీవీఎస్ ఎక్సెల్ ఎస్, ఒక బజాజ్ సిటి-100 వాహనాలు ఉన్నాయని, ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనాలని ఎం. శ్రీనివాస్ ఆప్రకటలో తెలిపారు.

## గణేష్ నిమజ్జనానికి విస్తృతంగా ఏర్పాట్లు

- పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్



పెద్దపల్లి, సెప్టెంబర్ 20, (మనం ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి అయ్యప్ప ఆలయం నుండి అమర్‌నగర్, మసీద్, జెండా చౌరస్తా వరకు అధికారులతో కలిసి రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, పెద్దపల్లి ఎస్సై మహేందర్‌యాదవ్, విద్యుత్‌శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# కుర్ణకమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపుటకు సిద్ధం చేయాలి

- 193సర్వే నెంబర్‌లో విస్తీర్ణం 1018ఎకరాల భూ సర్వే
- ఆరు దశాబ్దాల పెండింగ్ సమస్య పరిష్కారానికి మోక్షం
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, సెప్టెంబర్ 20, (మనం ప్రతినిధి): కుర్ణకమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపుటకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం అంతర్గాం మండలంలోని రాయదండి గ్రామ శివారులో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కుర్ణకమ్మి భూముల సర్వే పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుర్ణకమ్మి భూముల సర్వే పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు సిద్ధం కావాలని జి



ల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆజామాబాద్ ఇండస్ట్రీయల్ పేరుతో అప్పటి నిజాం ప్రభుత్వం నామమాత్రపు ధరలకు సేకరించిన కుర్ణకమ్మి భూములను ప్రభుత్వం సర్వే చేస్తుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఆసైన్ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాయదండి గ్రామ శివారులో 193సర్వే నెంబర్ల పరిధిలో ఉన్న 1018 ఎకరాలను సెప్టెంబర్ 6నుంచి సెప్టెంబర్ 20వరకు సర్వే నిర్వహించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఆరు దశాబ్దాల పెండింగ్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందని, పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేసి అర్హులకు త్వరగా పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏడి సర్వే శ్రీనివాసులు, డిఐ గణపతి, సర్వేయర్ అశోక్, గిర్దావర్ రాజేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ పేరిట మినిస్ట్రీయల్ స్టాఫ్ నియామకాన్ని నిరసిస్తూ

- కదం తొక్కిన సింగరేణి మినిస్ట్రీయల్ ఉద్యోగులు
- నల్లబ్యాడ్జీలతో నిరసన, అధికారులకు వినతిపత్రాలు





మంచిర్యాల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): సింగరేణి హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నలుగురు ఔట్ సోర్సింగ్ కార్మికులను స్కిల్ లేబర్ కింద ఫైనాన్స్, మార్కెటింగ్, పర్చేస్ విభాగాల్లో రెండు సంవత్సరాలు పనిచేసేందుకు నిట్ ద్వారా తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో సింగరేణి మినిస్ట్రీయల్ ఉద్యోగులు కదం తొక్కారు. బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలిపారు. అన్నిగనులు, డిపార్టుమెంటులలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని జి.ఎం.కార్యాలయం, ఎస్.ఆర్.పి.-1, ఎస్.ఆర్.పి.-3,ఆర్,కే-, ఆర్.కే- 7,ఆర్.కే.న్యూ టెక్, ఏరియ స్టోర్స్, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్, ఇందారం ఓపెన్ కాస్ట్,సి.ఎస్.పి.ల ఉద్యోగులు, భుపాలపల్లి ఏరియాలో కాకతీయ ఖని-1, కాకతీయ ఖని-8, కాకతీయ ఖని ఓపెన్ కాస్ట్, ఏరియా స్టోర్స్, మందమర్రి ఏరియాలో ఆర్.కే.-1ఏ,కే.కే.ఓ.సి.పి, రామగుండము ఏరియాలో వకీల్ పల్లి, బెల్లంపల్లి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయం ఉద్యోగులు, సిక్కా నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డికి మెమొరాండం ఇచ్చారు. సింగరేణిలో మినిస్టీరియల్ స్టాఫ్‌ను ( క్లరికల్ ) ఔట్సోర్సింగ్ హై స్కిల్ వేతనంతో హైదరాబాద్ సింగరేణి భవన్ ఆఫీసులో తీసుకోవడాన్ని, యాజమాన్యం చేస్తున్న ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కె. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్యలు యాజమాన్యాన్ని హెచ్చరించారు. యాజమాన్యం తక్షణమే ఈ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి సంస్థ లో పనిచేస్తున్న పెర్మనెంట్ అర్హులైన ఉద్యోగులను అంతర్గత రిక్రూట్మెంట్ ద్వారా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, లేనట్లయితే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకత్వన భారీ ఉద్య మం తప్పదని అన్నారు. సింగరేణిలో అనేకమంది అనుభవజ్ఞులు ఉన్న కంపెనీకి ఈ విధంగా తీసుకోవడం సరైనది కాదన్నారు. ఇదివరలో సిం గరేణి యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా సుమారు 800 మంది మి నిస్ట్రియల్ స్టాప్ ను నియమించుకోవాలని ప్రయత్నం చేసిందని, దీనిని పసిగట్టిన సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఎట్టి పరిస్థితులలో ఈ విధానాన్ని రద్దు చేయాలనే ఉద్దేశంతో కొత్తగూడెం ధర్నా ఇతర పోరాటాలు నిర్వహించడం, తద్వారా జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆ ప్రయత్నాన్ని యాజమాన్యం విరమించుకుందని, మళ్లీ ఈ విధానాన్ని అమలు చేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తుందని, దీనిని వెంటనే ఆపు చేయా లని లేకుంటే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో పాటు అన్ని సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున జాయింట్ పోరాటం ద్వారా దీనిని ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సిక్కా వైస్ ప్రెసిడెంట్ కన్నం సాంబయ్య, సిక్క రీజియన్ ఉపాధ్యక్షుడు ఉష్కే సమ్మయ్య, శిక్కా ఏరియా సెక్రెటరి కోతి శ్రీధర్, సిక్క ఆర్గనైజింగ్ సెక్రటరీ సుద్దాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుమారి నిర్మలాదేవి, ఇతర శ్రీరాంపూర్ ఏరియా గనులు మరియు ఓపెన్ కాస్ట్,స్టోర్స్ లకు చెందిన సిక్క ప్రతినిధులు అశోక్ కుమార్, క్రాంతి, కిరణ్ కుమార్, మదునయ్య, ఇస్మాయిల్, విజయకుమార్, బానేష్, మహేష్ ,తిరుపతి, ప్రభాకర్, ఏ.ఐ.టి.యు.సి. ఆర్కే 5 ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, గొల్లపల్లి రామచందర్, ఓపెన్ కాస్ట్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, ఏరియా ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు ఆర్కే 7 యందు, మోత్కూరి కొమరయ్య ఏరియా సహాయ కార్యదర్శి ఎస్ ఆర్ పి వన్, శ్రీరాంపూర్ ఏరియా ఫిట్ కార్యదర్శులు గునిగంటి నర్సింగరావు ,సంఘం సదానందం, మురళి చౌదరి, దాడి రాజయ్య కామెర వేణు, మోహన్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, బేర రవీందర్, ఆకుల లక్ష్మణ్, సదానందం వర్క్ షాప్, నవీన్ రెడ్డి, ఏరియాలోని అన్ని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొమురయ్య



చిగురుమామిడి, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో బిల్లు తీసుకురాకపోతే కేంద్రం మీద తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మాదిగలను నమ్మించి మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ఆటలు సాగవని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పించే ప్రక్రియను జాప్యం చేయడం ద్వారా రిజర్వేషన్లను గత 75 ఏళ్లుగా ఏకపక్షంగా దోచుకుంటున్న దోపిడిదారులకు బిజెపి కొమ్ముగాస్తుందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపి ప్రస్తుతం సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు పార్లమెంటు బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం ప్రధానమంత్రి వరంగల్ లో స్వయంగా హామీ ఇచ్చిన నేటికి కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమని అన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన మాటకే విలువ లేకపోతే ఈ దేశాన్ని పాలించే నైతిక అర్హత బిజెపికి లేదని అన్నారు. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు హైదరాబాదులో ఉన్న అమిత్ షా ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడకుండా వెళ్లిపోవడం మాదిగల హృదయాలను తీవ్రంగా గాయపరిచిందని కొమురయ్య పేర్కొన్నారు. సిడబ్ల్యుసిలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేయకుండా కాంగ్రెస్ మరోసారి మాదిగల పట్ల వ్యతిరేకతను చాటుకుందని విమర్శించారు. కేవలం మాదిగల ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చారే తప్ప, కాంగ్రెస్‌కు నిజమైన చిత్తశుద్ధి లేదన్నారు. మాదిగల ఓట్ల కోసం చేసే కపట రాజకీయాలు ఇకపై సాగవని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, నాయకులు గడ్డం నాగరాజు, చిట్టెల కిష్టయ్య, గడ్డం అనిల్ కుమార్, మైలారపు చంద్రయ్య, జిల్లెల నాంపెల్లి, దర్శనం నల్లగొండ స్వామి, దర్శనం సారయ్య, గడ్డం శంకరయ్య, దర్శనం సంపత్, గడ్డం అంజయ్య, గడ్డం నిరంజన్, దర్శనం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం

- మండప నిర్వాహకులు బాల్త ప్రశాంత్

పెద్దపల్లి, సెప్టెంబర్ 20, (మనం ప్రతినిధి): గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం సుభాష్‌నగర్‌లోని గణేష్ మండపం వద్ద బాల్త ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ మండపం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బాల్త ప్రవీణ్, జక్కం సురేష్, అడ్వకేట్ కరుణాకర్, మహేష్, లక్ష్మణ్, పెద్దసాయి, చిన్నసాయి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## వెదురు ఉత్పత్తులు వాడడంతో కాలుష్యం నివారణ

వీణవంక, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): వెదురు ఉత్పత్తులు వాడడంవల్ల కాలుష్యాన్ని నివారించవచ్చునని వీణవంక గ్రామ సర్పంచ్ నీలకుమారస్వామి. అన్నారు. బుధవారం ప్రపంచవెదురు బొంగుల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో మేదరి కులస్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కుమారస్వామి, వైస్ ఎం పీపీలత శ్రీనివాస్ లు హాజరై మాట్లాడారు. మేదరికులస్తులు వెదురుబొంగులతో బతుకమ్మను పేర్చడానికి షిబ్బిలు, చాటలు, బుట్టలు తదితర వస్తువులను తయారు చేసి వారి జీవనాన్ని సాగిస్తున్నారనిఅన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వము ఇటీవల బీసీ సంక్షేమకోసం బీసీ బంధు పథకాన్ని తీసుకురావడంతో వారికిలక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అర్హులైన కులస్తులందరికి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి సహాయంతో బీసీ బంధు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారికి పించన్ కూడా ఇప్పిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డికి తమ మద్దుతు ఉంటుందని మేదర్లు తెలిపారు. అనంతరం సర్పంచ్,వైస్ ఎంపీపీ లను మేదరి సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కూచనపల్లి కుమారస్వామి, గణేష్‌కుమార్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, సాంబయ్య, హరిప్రసాద్, వినోద్,రాజు, సర్వేశం, సాయి, సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు అండగా రాష్ట్రప్రభుత్వం

వీణవంక, సెప్టెంబర్ 20, (మనంన్యూస్): నేతన్నల కోసం రాష్ట్రప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం కోర్కల్ గ్రామ ఇంచార్జి అడిగొప్పుల సత్యనారాయణ అన్నారు. బుధవారం సంఘం 51వ వార్షిక,58వ సర్వసభ్య సమావేశం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేనేత జౌళిశాఖ సహాయఅభివృద్ధి అధికారి శాంత హాజరయ్యారు. చేనేత సంఘ 2022-23 ఆర్థికసంవత్సర క్రయవిక్రయాల, లాభనష్టాల నివేధికను సత్యనారాయణ చదివి వినిపించారు. రాష్ట్రప్రభుత్వం నేతన్నల సంక్షేమం కొరకు కోట్లాది రూపాయలు వెచ్చించి చేనేత మిత్ర పథకం, భీమా, పావలావడ్డీ పథకం అమలు చేస్తుందని అన్నారు. సభ్యుల అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆనందం రాజమల్లయ్య, సంఘం సభ్యులు ఆరుగొండ మనోహర్, పరికిపండ్ల సదానందం,దాసరి సుశీల, మల్లయ్య,చంద్రయ్య, దాసరి శ్రీనివాస్, లక్ష్మయ్య, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు అధ్వర్యంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభేరీ సభలో అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభయహస్తం కింద గ్యారెంటీ కార్డులో పేర్కొన్న పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు లాడెన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ,భూమేష్,యువజన నాయకులు పల్లె దినేష్, శ్రీకాంత్, రామ్ సాయి,అనిరుద్,అనిల్, రాజేష్ నవీన్, నియోజకవర్గ సోషల్ మీడియాకో అర్డినేటర్ రెవెళ్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనోత్సవాన్ని మతసామరస్యంతో జరుపుకోండి

• జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి





నంద్యాల, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : ఈ నెల 22వ తేదీ నిర్వహించే వినాయక నిమజ్జోత్సవాన్ని మతసామరస్యంతో ఒకరినొకరు సహకరించుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులను, అధికారులను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులతో ద్వితీయ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ పుల్లయ్య, గణేష్ మెత్సవ కేంద్ర సమితి కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, రామకష్ణ విద్యా సంస్థల అధినేత జి. రామకష్ణారెడ్డి, కార్యాధ్యక్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, సివి చలం బాబు, నిమ్మకాయల సుధాకర్, కోశాధికారులు ధమాం శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 22న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద నిర్వహించే వినాయక నిమజ్జోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మతసామరస్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. వాట్సాప్‌లలో ప్రసారమయ్యే రూమర్లను ప్రజలు నమ్మొద్దని విస్తత ప్రచారం కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు సూచించిన రూట్ మ్యాప్ ప్రకారం అధికారుల చేపట్టాల్సిన పనులు నేటి సాయంత్రంలోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రార్థన సమయాల్లో ఎలాంటి డ్రమ్స్, అధిక శబ్దాలతో వాయిద్యాలు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో దాదాపు 260 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకున్నామని డిఎస్పి జాయింట్ కలెక్టర్ కు నివేదించారు. దాదాపు 500 మంది పోలీస్ బందోబస్తుతో అన్ని పాయింట్లలో భద్రతా చర్యలు చేపట్టామన్నారు. రోడ్ ప్యాచ్ వర్కులు, భారీ కేడింగ్, అవసరమైన చోట వైద్య శిబిరాలు, చెరువులో పుట్టీలు, స్విమ్మర్లు అవసరమైన వరకు ఏర్పాటు చేసుకొని నిమజ్జనం పూర్తయ్యే వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల బందం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ శ్రీనివాసులను ఆదేశించారు. ఊరేగింపు ప్రదేశాల్లోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## త్వరగా విడుదల కావాలని 101 టెంకాయలు కొట్టిన నాయకులు



డోన్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : మండల పరిధిలోని వలసల గ్రామం యస్ సి కాలనిలో చంద్రబాబు నాయుడు విడుదల కావాలని వినాయకుడు కి101 టెంకాయలు కొట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని త్వరగా ఆయన విడుదల కావాలని వినాయకుడు కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రుడికైనా మచ్చ ఉంటుందని మా చంద్రబాబుకి మచ్చలేదని మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని, ఆ చంద్రుడు కూడా రోజులో 12 గంటలు మాత్రమే తన వెలుగులు ప్రసాదిస్తారని మా చంద్రబాబు మాత్రం రోజులో 18 గంటలు శ్రమిస్తూ, తద్వారా అనేకమంది ప్రజా జీవితాల్లో వెలుగులు నింపాడని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. 74 ఏళ్ల వయసులో 45 ఏళ్ల ప్రజా జీవితంలో అనేక సేవలు అందించిన సేవకుడని, అందుకే వారు తొందరగా బయటికి రావాలని ఆ వినాయకుడుని కోరుకున్నామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి ఎం సుధాకర్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు వలసల రవి, మేకల లక్ష్మన్న, జి. బాలుడు, బి శ్రీనివాసులు, బి రంగముని, బి సుంకన్న, ఎస్ జయ రాముడు, మద్దిలేటి స్వామి, తలారి వెంకటస్వామి, జి ఈశ్వరయ్య, బి రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డును సొంతం చేసుకున్న వై.అశోక్



పత్తికొండ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : వి నాయక చవి తి ఉత్సవాలుసందర్భంగా పత్తి కొండ పట్టణంలో స్థానిక తాసిల్దార్ క్వార్ట ర్స్‌లో ఛాలెంజ్. సింహ యూత్ ఆ ద్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జనం సందర్భంగా బుధవారం లడ్డను వేలపాటను నిర్వ హించగా వేలంపాటలో పత్తికొండ పట్ట ణానికి చెందిన ఎరుకల అశో క్ కుమార్ నీలమ్మ దంపతులు అ న్నమయ్య లడ్డును ముప్పై ఒక్క వేయి రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు.

## బాపురం గ్రామంలో నూతన సచివాలయం ఆర్బికె కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

• ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి



కౌతాళం సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోనే బాపురం గ్రామంలో బుధవారం రోజున సర్పంచ్ శిల్పారెడ్డి మరియు వైసీపీ నాయకులు గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సచివాలయం మరియు ఆర్.బి.కెను ప్రారంభించిన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సౌభాగ్య, జైపాల్, దేవి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, దివాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, తదితరు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటూ ఎస్సీ సెల్ దళిత నాయకులు

• రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు

• తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి




మంత్రాలయం, సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి గుర్తు చేశారు. బుధవారం మంత్రాలయం లో ఏర్పాటు చేసిన రిలే దీక్షలో చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటూ మంత్రాలయం నియోజకవర్గం ఎస్సీ సెల్ దళిత నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడారు. దళితుల అభివద్ధి కోసం ఇందిరాగాంధీ హయాంలో విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎక్కడికి వెళ్ళాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేసి మీ తాత రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూన్నవు జగన్ రెడ్డి, మీకు తగిన బుద్ధి చెబుతాం అని మండిపడ్డారు.అంతుకు మందుగా ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ రీలే నిరహా?ర దీక్ష కు ముఖ్యఅతిథిగా హజరై సంఘీభావం తెలిపిన మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ బత్తిన వెంకటరాముడు ఈ దీక్ష లో కుర్చున్నావారు. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిలు యోబు, రాజాబాబు, మారెప్ప, నియోజకవర్గం నేతలు ఏరిగేరి వీరేష్, ఉరుకుందు సురేంద్ర, సుజ్ఞాన్నాం, చెట్నపల్లి రవి, బూదురు సర్పంచ్ నాగరాజు, బెళగల్ సర్పంచ్ రామయ్య, కోసిగి యం పిటిసి సభ్యులు రాజు, మంత్రాలయం పేతురు, శివ, జేరిమియా, బెళగల్ బాలస్వామి, నల్లన్న, నాగేష్, రాజు, పేతురు, వీరేష్, వగరూరు యోసేపు, సుధాకర్, ఏలీయా, ఐరన్ గల్ సత్యప్ప, బాస్కర్, చిన్న భూంపల్లి రాయప్ప, శాంత రాజు, సంసోన్, వందగల్ డీలర్ లింగమూర్తి, కోసిగి వీరేష్, నాగేష్, నరసింహులు, మారేష్, మురవణి సురేష్, లాజరు డేవిడ్ దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్ష కు సంఘీభావం తెలియజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడి పి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు,యస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కూమర్, సినియర్ నాయకులు కోసిగి మారేప్ప,యోసేపు,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, యల్లారెడ్డి, చావిడి వెంకటేష్,నాడిగేని అయ్యన్న, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి,అశోక రెడ్డి,తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, తెలుగు యువత కోసిగి మండలం అధ్యక్షులు నాడిగేని మహదేవ్, సూగురు నాగేష్, బాస్కర్ రెడ్డి, రాగన్న, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్, వగరూరు అబ్దుల్, గోపాల్, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, ఉసేని, రాజశేఖర్ రెడ్డి, తి

## టిడిపి కార్యక్రమాలు వైసీపీ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు








డోన్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : గత తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు కె.యి.కష్ణమూర్తి చేసిన 68 చెరువుల నింపే కార్యక్రమంను తామే చేశామని ముఖ్యమంత్రిని పిలుచుకవచ్చి చెప్పుకోవడం సిగ్గుచేటు బుగ్గన,ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిబుధవారం రోజు డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకర్ల సమావేశంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కే.ఈ.కష్ణమూర్తి ఉన్నప్పుడు డోన్ నియోజకవర్గంలో సాగునీటికి, తాగునీటికి వర్షాధారం మీద ఆధారపడి రైతులు విలవిల లాడుతున్నారని 68 చెరువుల నీటితో నింపే కార్యక్రమం చేపట్టారని. జీవో నెంబర్ 196, 2018లో మంజూరు చేసి 29.08.2018 భూమి పూజ చేసిన విషయం అందరికి తెలిసిందే, బుగ్గనకు కూడా తెలిసిన విషయమేనని అన్నారు. సివిల్ వర్క్స్ 148 కోట్లు, భూసేకరణకు 20కోట్లు, విద్యుత్‌కు 40కోట్లు మీగతా పనులకు 16.30కోట్లు, ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి 70% పనులను పూర్తి చేసింది కె.ఈ.కష్ణమూర్తిని అన్నారు. పనులన్నీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేఈ కష్ణమూర్తి పనులను చేస్తే వీరే పూర్తి చేశారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని పిలుచుకోవచ్చి చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఏ చెరువుకు నీటితో నింపావో చెప్పాలని అన్నారు. కేవలం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్యమంత్రి దగ్గర మెప్పు పొందడానికి నిన్నటి సభలో ఆ ఊరికి రోడ్డు వేశాను. ఈ ఊరికి రోడ్డు వేశానని చెప్పుకోవడం జరిగిందని, గత పాలకులు రోడ్లే వేయనట్టు, మనం ఎప్పుడూ రోడ్లమీద తిరగనట్లు బుగ్గన చెప్పడం జరిగిందని అన్నారు. అదేవిధంగా నారా చంద్రబాబునాయుడుకి లోకేష్ బాబుకి ప్రజా దారుణం లేదని బుగ్గన చెప్పడం జరిగిందని, చంద్రబాబు నాయుడు జలదుర్గం గ్రామానికి వచ్చినప్పుడు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కూడా ఆడవాళ్లు, ప్రజలు ఉండి సభ పూర్తి అయిన తర్వాత వెళ్లిపోయిన్నా విషయం బుగ్గన తెలియదా అన్నారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడుకి, లోకేష్ కి ప్రజాదారణ ఉందనే, ఓటమి భయంతో అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా నిన్నటి సభలో బుగ్గన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గంగా చేశానని చెప్పుకున్నారని బుగ్గన డోన్ నియోజకవర్గంను మోడల్‌గా చేసింది గంజాయికా, లిక్కర్‌కా, మట్కాకా, భూమాఫియాకా ఏ విషయంలో మోడల్‌గా చేసింది చెప్పాలనీ ప్రశ్నించారు .డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని అడ్వర్టైజ్మెంట్లు వేసుకోవడం సిగ్గు చేటని, తమలపాకంత రోడ్డు వేసి తిరిగేది కాదని ఒకసారి కాలనీలలో గ్రామాల్లో వెళ్తే మేము వేసిన సిసి రోడ్లు తప్పా నువ్వు చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, అడ్వకేట్ లక్ష్మిశెట్టి కష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే ఈ సర్వసభ్య సమావేశం ముఖ్య ఉద్దేశం

• ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి





కౌతాళం సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : మండల కేంద్రమైన కౌతాళంలో బుధవారం రోజున సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ అధికారి శేషాద్రి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు బరోసా కేంద్రాల్లో ఎరువులు విత్తనాలు సబ్సిడీ కు ఇవ్వటం జరుగుతుంది అని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. రాబోవు రోజుల్లో యూరియా లిక్విడ్ గా వస్తుందని తెలిపారు. మరియు ఈ క్రాప్‌ను కూడ సద్వినియోగం చేసుకోవాలీనీ కొరారు. వాలెంటిర్స్ ప్రజలకు సహకరించక పోతే వారిపై చర్యలూ తీసుకోవాలని జడ్పీటిసి ప్రియదర్శిని కోరారు. వలెంటిర్ వ్యవస్థ సహకరిస్తే ముందు భవిష్యత్తులో ఏదైనా అగ్రికల్చర్‌లొ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అవకతవకలు అయితే వ్యవసాయ శాఖ వారే బాధ్యులు వహించాలని వైసిపి నాయకులు జైపాల్ విన్న వించారు. కొన్ని గ్రామాలలో అగికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయంలో డుమ్మా కొడుతున్నారని ఎంపిడిఓ సబ్బరాజు కోరారు వారిపై చర్యలూ తీసుకోవాలని ఏఓనీ కొరరు. వాడి వేడి గా సమస్యలపై సర్వ సభ్య సమావేశం జరిగింది ప్రభుత్వ ఉద్యోగులు ఒక కమిట్ మెంట్ తొ పని చేయాలి పశు సంవర్ధ శాఖ జగదీష్ మాట్లాడుతు లంపి స్కిన్ కు గాలి కుంటు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్య శాఖ ఎంఈఓ మేడం షోబా రాణి 59 పాఠశాలలోకు గాను 236 మంది టీచర్స్ ఉండలి ఇప్పుడు 130మంది మాత్రమె పనిచేయుచున్నారు. అందరూ సహకరించాలని కోరారు. సమిష్టి సంపూర్ణ పోషణ పోషకాలు విద్యార్థిలుకు అందిస్తున్నామని జగనన్న విద్య కానుక కింద బ్యాగ్ దుస్తులు, షూస్,అందిస్తున్నామని తెలిపారు.ఏపీఎం రాజశేఖర్ మాట్లాడుతు మన మండలంలో 1075 గ్రూపు ఉన్నాయి అన్నీ గ్రూపులకు బ్యాంకులు సహకారం అందిస్తూన్నారని జగనన్న అసర, చేయూత కూడ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీవో జుబెర్ అహమద్ మాట్లాడుతు అర్టిహల్చర్ 150 ఎకరాల వరకూ వేశాం ఉపాధి హామీ పథకం కింద 270రు అందిస్తున్నమని అన్ని మండలాల కంటే మన మండలం నాలుగ స్థానంలో ఉన్నామని వారు తెలిపారు. హౌసింగ్‌లో మాత్రం చాలా వెనుకబడి ఉన్నామని మి సహకారం అందించలని కోరరు. అర్ అండ్ బి అదికారులు సాయి సురేశ్ మాట్లాడుతు 121 కిలో మీటర్లులో 28 కిలో మీటర్లు వేయడం జరిగింది ఇంక 30 కిలో మీటర్లు టెండర్లు ఖరారు అయ్యింది త్వరలో పుష్కరాల్లో సంక్షన్ అయిన వన్ని త్వరలో పూర్తీ చేస్తాం అని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి మాట్లాడు తూ సర్వసభ్య సమావేశం అంటే ప్రజల సమస్య తీర్చే సమావేశం అన్నా రు మండలంలో ప్రతి గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని వెంట నే అదికారులు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబ్, జడ్పిటిసి రాధమ్మ, ఎంపీడీవో సుబ్బరాజు, ఎమ్మార్వో రామేశ్వర్ రెడ్డి, ఏవో శేషాద్రి, ఎంఈఓ శోభారాణి, విద్యుత్ ఏఈ నరసన్న, హౌసింగ్ డిఈ లాల్ కిష్టయ్య, ఏపీఎం రాజశేఖర్, ఏపీవో జుబేర్ అహ్మద్, కౌతాళం స ర్పంచ్ పాల్ దినాకర్, తోవి మాజీ సర్పంచ్ నరసప్ప, బండకుంట సర్పం చ్ గోపాల్ రెడ్డి, వసంత,మహేష్, ఎంపీటీసీ లింగన్న గౌడ్, జైపాల్, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయ శాఖ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి వైసిపి వారికి బొమ్మ ఐ మ్యాక్స్ చూపిస్తాం

• టిడిపి మండలి ఉపనాయకులు బి.టి. నాయుడు




కర్నూలు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశమునకు హాజరైన శాసనమండలి సభ్యులు, కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బి.టి.నాయుడు. ప్రధానంగా ఉబయ సభల్లో తెలుగుదేశంపార్టీ అనుసరించవల్సిన వ్యూహము గురించి చర్చించడం జరిగినది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షనాయకులు, జాతీయ అధ్యక్షు లునారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు గురించి సభలో అనుసరించాల్సిన విధానం గురించి, అధికార పక్షం వారిని ఏవిదంగా ఎదుర్కొవాలన్న అంశాలపై చర్చించడం జరిగినది.అనంతరం బి.టి.నాయుడు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి జోగి రమేష్ తెలుగుదేశం పార్టీ యం.యల్.ఎలకు, యం.యల్.సి.లకు రేపటి నుండి 70 యం.యం.లో చూపిస్తానన్నారు. అయ్యా జోగి రమేష్ మీ నాయకుడు, చేయని తప్పుకు అధికారాన్ని అడ్డంపెట్టుకొని మా నాయకున్ని ఏలా అక్రమంగా అరెస్టు చేయించారో యావత్ ప్రజానీకానికి తెలుసు. జోగి మీరు 70 యం.యం.లో చూపిస్తే మేము ఐ. మ్యాక్సో చూపిస్తాము. అది ఏమంటే మీ నాయకుడు అవినీతి కేసులో ఏలా జగన్రెడ్డి 16 నెలలు జైలులో ఉన్నది. రాష్ట్ర ప్రజల నిత్యావసరాలపై పెంచిన విపరీతమైన గురించి. రాష్ట్రంలోని యువతకు జగన్ వస్తే జాబ్ వస్తుందనీ చెప్పిన మీ నాయకుని హామీ నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా ఏ ఒక్కరికి జాబ్ ఇవ్వకుండా మోసం చేసింది, రైతులను ఏవిధంగా మోసగించింది. బాబాయ్ హతంకులను సిబిఐ వారు అరెస్టు చేయకుండా ఏలా కాపాడుకుంటున్నది. ఇలా మీ పార్టీ నాయకుల అవినీతి అక్రమాల గురించి, మీ నాయకుని యొక్క దోపిడీ గురించి ప్రజలకు అర్థమయ్యేవిధంగా వివరించి, సభలో మీకు ఐ. మ్యాక్స్ చూపిస్తామని తెలిపారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం




మంత్రాలయం, సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : మంత్రాలయంలో ఘననాథుడికి నిమజ్జనం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాఘవేంద్ర పురం, రామచంద్ర నగర్, సుజయీంద్ర నగర్, పాత ఊరిలో కొలువైన వినాయకులతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కొలువు తీరిన గణపయ్యలను వివిధ ప్రత్యేక వాహనాల్లో కూర్చోబెట్టి రాఘవేంద్ర కూడలి మీదుగా తుంగభద్ర నది వరకు ఘనంగా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వేణుగోపాల్ రాజు పరిరక్షణలో బారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గణనాధులకు ఘనంగా వీడ్కోలు



పత్తికొండ, సెప్టెంబర్ 20, మనం న్యూస్: పత్తి కొండ పట్టణం మరియు మండల పరిదిలోని గ్రామాలలో బుధవారం వినాయక చవితి సందర్భంగా గణనాథులకు ఘనంగా వీ డ్కోలు నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.పట్టణంలో ఏర్పాటు చేసిన వి విధ మండపాలలో భారీ గణనాథులకు పూ జలు నిర్వహించే ప్రత్యేక వాహనాలపై ఊరే గింపుగా గణనాథులను ఊరేగింపుగా తీసు కువెళ్లి పత్తికొండ సమీపంలో ఉన్న హంద్రీ నీవా కాలవలో నిమజ్జనం చేశారు. అలాగే పట్టణం గ్రామాలలో లక్కీ రాయల్స్ యూ త్,బుల్స్ యూత్, బ్యాడ్ బాయిస్ యూత్, గని యూత్, సిద్దార్థ యూత్,వివిపి యూత్, తదితర గణనాథని లడ్డు వేలం పాటలో అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు లడ్డును దక్కిం చుకున్నారు నిమర్జనం వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరుగు కుండా సిఐ మురళి మోహన్ గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు నిమజ్జనం ఊరే గింపులో యువకులు డ్రమ్స్ ,వాయిద్యాల మధ్య రంగులు చల్లుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తూ గణనా థులను ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమర్జ నం కార్యక్రమాల్ని చేపట్టారు.నిమగ్జనం దగ్గర ఆర్డీవో, తహసీల్దార్, గ్రామపంచాయితి ఈ ఓ, లు గట్టి పోలీసులు బందోబస్తు నిర్వ హించారు.

## వైభవంగా వినాయకుని నిమజ్జన వేడుకలు

కోసిగి, సెప్టెంబర్, 20, (మనం న్యూస్) : కోసిగి మండలంలో బుధవారం వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణనాధునికి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించి, ఉండ్రాళ్ళు, పండ్లు, నైవేద్యాలతో గణనాథులని పూజించి మూడవరోజు ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడు మాపై ఉండాలని గణపతి నిమర్జనం సందర్భంగా అన్నదానం ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాలపై ఊరేగింపుగా గణనాథులను ఊరేగించి ఆయా వీధుల వెంట గణపతి బప్పా మోరియా అంటూ యువకులు ఉత్సాహంతో, వినాయకుని ఊరేగించారు. గణపతి నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ ఏరిషావలి సమీక్షంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# తెల్ల చొక్కా కాకి పాయింట్ వేసుకున్న అతిపెద్ద ఆర్థిక నేరస్థుడు జగన్మోహన్ రెడ్డి

- నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ ఉన్నాం: ఎల్ల నాగయ్య

బేతంచెర్ల, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : పట్టణం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ ఉన్నాం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ డోన్‌లో జరిగిన సభలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా స్వచ్ఛందంగా రోడ్లపైకి అన్ని రంగాలకు సంబంధిం చిన ప్రజలు చంద్రబాబు నాయుడు అరెస్టు ముమ్మాటికి అక్రమ అరెస్టు అని నిరసనలు నినాదాలు చేస్తుంటే ఆర్థిక మంత్రి బుగ్గనకి మతి భ్రమిం చి నట్లుంది స్వచ్ఛందంగా నిరసన నిరాహార దీక్షలు చేస్తుంటే డబ్బులు ఇ చ్చి నిరాహార దీక్షలు నిరసనలు చేస్తున్నారు అనడం ఆయన చేతకానిత నానికి నిదర్శనం మిమ్మల్ని మీ నాయకుడిని ప్రజలు నమ్మడం లేదని అలాగే అందరిని అనుకుంటే పొరపాటే బుగ్గన డోన్‌లో జరిగే సభకు జ నాలు రాకపోతే పొదుపు లక్ష్మి మహిళలను భయభ్రాంతులకు గురి చేసి సభా సమావేశాలకు తీసుకెళ్లిన సంస్కృతి మీది కాదా డోన్ నియోజకవర్గంలో అభివద్ధి జరిగిందనడం మీ అబూత కల్పన మాత్రమే రాబోయే ఎ న్నికల్లో ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపెయడం ఖాయం బుగ్గన ఓటమి భయం పట్టుకున్నందుకే మీరు జగన్మోహన్ రెడ్డిని డోన్‌కు తీసుకురావడం జరిగింది మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో రాబోయే ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీ జయకేతనం ఎగరవేస్తుందని ప్రజలందరూ చం



ద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని అని అన్నారు.ఈ కార్యక్ర మంలోటిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమ న్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, గౌరవ సలహాదారుడు కాకర్ల తిరుమలేష్ చౌదరి పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్ రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు రాష్ట్ర ఎస్టీ సెల్ కా ర్యదర్శి రవీంద్ర నాయక్ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు ఎర్రమల నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లి రమేష్ మాజీ ఎంపిటీసీ జాకిరుల్ల బేగ్ కౌన్సిలర్స్ రాంగోపాల్ రామాంజనేయులు అంబాపురం సర్పంచ్ శ్రీ నివాస్ యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి జావాజి వెంకటేశ్వర్లు మల్లిపెద్ది నాగేశ్వర్ రెడ్డి రమేష్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి నారాయణస్వామి ఉన్నం వెంకన్న హెచ్ కొట్టాల మహేష్ నంద్యాల మ ధు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ సయ్యద్ అంజాద్ షబ్బీర్ వలి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూటం శివ నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకష్ణ సీతారామపురం మద్దయ్య నాగరా జు కానాల అంజి చింతకాయల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## విజయవాడలో చేస్తున్న దశల వారి ఆందోళనను జయప్రదం చేయండి




కర్నూలు, సెప్టెంబర్ 20. మనం న్యూస్ : మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఆ ధ్వర్యంలో విజయవాడలో ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న దశల వారి ఆందోళనలను జయప్రదం చేయాలని సి. ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మున్సిపల్ కా ర్మికులకు పిలుపునిచ్చారు జగన్ గారు అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని 4 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇప్పటివరకు జగన్ గారు ఇచ్చిన హా మీ నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు క్లబ్ డ్రైవర్స్ లకు చేసుకున్న ఒప్పందం ప్రకారం నెలకు 18,500 వేతనం ఇవ్వాలని పి. ఎఫ్ ఈ.ఎస్.ఐ సౌకర్యాలు కల్పించాలని వారాంతపు సెలవులు ఇవ్వా లని కోరారు ఇంజనీరింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికుల సమస్యల పరిష్కా రం కొరకు జరుగుతున్న ఆందోళనలు కార్మికుల అధిక సంఖ్యలో పా ల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## దళిత రక్షణ యాత్ర పోస్టర్ విడుదల

- సెప్టెంబర్ 22 నుండి 25 వరకు జరిగే జిల్లా జీపు జాతాను జయప్రదం చేయండి



కర్నూలు, సెప్టెంబర్ 20. మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా దళితు ల, దళిత వాడల సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్ర పోస్టర్లను బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు నగ రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్లో విడుదల చేశా రు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ద ళితులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారంతోపాటు, దళిత వత్తిదారులకు బతుకు భద్రత, దళితులపై జరుగుతున్న దాడు లు దౌర్జన్యాలు, నేటికీ కొనసాగుతున్న అంటరానితనం, ప్రమోషన్లో రిజర్వేషన్లు ప్రధానమైన అజెండాలుగా ప్రతి దళిత వాడకు సమస్య ను తీసుకుని వెళ్లే విధంగా ఈ దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని ని ర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే కర్నూలు జిల్లాలో సెప్టెం బర్ 22 నుండి 25 దాకా జీప్ జాతా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నా మన్నారు. 22న ఉదయం 10 గంటలకు పాత కర్నూలు పాత బస్టాం డ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమవుతున్న ఈ జీప్ జాత 25న మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య స్వగ్రామ మైన పెద్దపాడు గ్రామంలోని సంజీవయ్య ఇంటిముందు ముగింపు సభ నిర్వహిస్తామన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జరుగు తున్న ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజానీకం ఆదరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పోస్టర్ విడుదల కార్యక్రమంలో కె విపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ, డి.విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం భాస్కర్, జిల్లా నాయకులు ఎన్ చక్రపాణి, వ్యకాసం జిల్లా ఉపాధ్య క్షులు కే వెంకట రాముడు, కర్నూలు మండల కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం పర్యవేక్షిస్తున్న డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



డోన్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : పట్టణంలో వినాయక చవితి సందర్భంగా దాదాపుగా 280 వినాయక విగ్రహాలను పెట్టడం జరిగింది. బుధవారం బొజ్జ గణేశుడి నిమర్జనంలో భాగంగా వినాయ క కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మరియు మున్సిపల్ చై ర్మన్ సప్తశైల రాజేష్ పర్యవేక్షణలో బొజ్జ గణపతి నిమజ్జనానికి వస్తు న్న భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంకటాపు రం చెరువులో గణేష్ నిమజ్జనం చేశారు. దారి పొడువున పోలీస్ సి బ్బంది వచ్చి పోయే వాళ్లకు సలహా సూచనలు ఇస్తూ ఎవ్వరికీ ఎటు వంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సజావుగా జరిగాయి. నిమజ్జ నంలో అనుకోకుండా ఏదైనా అపశతి జరిగితే ప్రధమ చికిత్స నిమి త్తం వైద్యుల ఏర్పాటు చేశారు.

నిమర్జనానికి పోలీస్ శాఖ, మున్సిపా లిటీ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ సహాయ సహకారాలతో నిమజ్జనం సజావుగా సాగినందుకు ప్రతి ఒక్కరికి పే రుపేరునా కతజ్ఞతలు తెలిపిన డోన్ వినాయక కమిటీ. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ పథకాల వల్లే బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజలు

- ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

బేతంచర్ల, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి హంద్రీ నుండి 77 చెరువుల వంద గ్రామాల సా గు తాగునీరు ప్రారంభం కార్యక్రమానికి డోన్ లో జరిగిన భారీ బహిరం గ సభకు స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలకు మహిళలకు వైసిపి నాయకులు కతజ్ఞతలు తెలిపారు పట్టణంలో వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎంపీపీ బుగ్గన నాగభూ షణ్ రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి రాష్ట్ర ముస్లిం ఫైనా న్స్ సభ్యులు వైస్ కాజా హుస్సేన్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ సభ్యులు మూ ర్తుజా వలి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు సమావేశంలో నగర పం చాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో డోన్ ని యోజకవర్గ హంద్రీ నుండి 77 చెరువుల వందగ్రామాల సాగు కార్యక్ర మానికి డోన్ నియోజకవర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భారీ బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన మహిళ లకు ప్రజలకు అధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు ఎస్టీలు బీసీలు అంటూ కుల మతాలకు అతీతంగా అందరికీ ప్రాధాన్యత కల్పిస్తూ హంద్రీ నుండి సాగు త్రాగునీరు కోరిక కొన్ని సంవత్సరాల నుండి తీరని కోరిక రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో ప్రారంభానికి నోచుకుం దని గోరకల్లు రిజర్వాయర్ నుండి డోన్ నియోజకవర్గానికి త్రాగునీరు అందివ్వడానికి పనులు శరవేగంగా జరుగుతున్నాయని నవంబర్ లోపు బేతంచెర్ల మండలానికి అందిస్తామని డిసెంబర్ లోపు డోన్ నియోజకవ ర్గానికి స్వచ్ఛమైన తాగని అందిస్తామని అన్నారు ఎంపీపీ బుగ్గ నాగభూ షణం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనా థరెడ్డి చేస్తున్న అభివద్ధి పనులు చూసి ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి వచ్చారని అన్నారు మూర్తుజావలి మాట్లాడుతూ రాష్ట్ర ము ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివద్ధి నీ మ హిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ పథకాల అందజేస్తూ నా వైసిపి ప్రభుత్వాని కి మద్దతుగా స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చారని వారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు గూని నాగరాజు మాట్లాడుతూ గతంలో టిడిపి నాయ కులు డోన్ నియోజకవర్గంలో ఎన్ని అభివద్ధి పనులు చేశారని డోన్ ని యోజకవర్గంలో ఉపముఖ్య మంత్రులుగా పనిచేసిన అభివద్ధి పనులు చే యలేదని అవుకు రిజర్వాయర్ నుండి నీళ్లు తెస్తామని 40 కోట్లతో పనులు చేస్తున్నామని పనులు చేయకుండానే 40 కోట్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నిం చారు

ఈ కార్యక్రమంలో మురళి మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ సీతారా మ చంద్రుడు దస్తగిరి ఖాజా హుస్సేన్ సర్పంచ్ వెంకటేశ్వర్లు సర్పంచ్ కో డే వెంకటేశ్వర్లు రంగాపురం జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ శ్రీనివాసులు తిరు మలేష్ రెడ్డి పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వకుంటే క్లాప్ ఆటోలు బంద్

- సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ డిమాండ్

కర్నూలు, సెప్టెంబర్ 20. మనం న్యూస్ : కర్నూల్ మున్సిపల్ కార్పొ రేషన్ క్లబ్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు, అగ్రిమెంట్ ప్రకారం 18,500 జీ తం, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, వీక్లీ ఆఫ్‌లు, గుర్తింపు కార్డులు, పని భద్రత ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 7వ. రోజు పో రాటం క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్ ఆధ్యక్షతన క ర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ సిఐటి యు అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ల రామాంజనేయులు (విజయ్), పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కర్నూలు నగ రాన్నిచెత్త లేని నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద్రాప్రదేశ్ క్లాప్ ఆటోలను నడిపే డ్రైవరన్నలు పనిచేస్తున్న 4నెలల నుండి 9 నెలల జీతా లు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచడం వలన కార్మికుల కుటుంబాలు ప స్తులున్న పనిచేస్తున్నారని తెలిపారు, అగ్రిమెంట్ ప్రకారం ?-18,500/- జీతం ఇవ్వకుండా, తక్కువ జీతాలు ఇస్తూ వారి జీతంలో నుండి ఈ ఎస్ ఐ, పిఎఫ్ కటింగ్ చేస్తున్న ఈఎస్ఐ కార్డు గాని, పిఎఫ్ అకౌంట్లు ఇవ్వకుం డా కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు, కార్మికుల కడుపు కాలి కుటుంబాలను పోషించుకోన లేక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి బ్రతకవలసి వస్తుందని వారు బాధ వ్యక్తం చేశారు, గత టిడిపి ప్ర భుత్వం కార్మికులు నష్టపోయే విధంగా థర్డ్ పార్టీ ఏజెన్సీలో పెట్టిందని వి మర్శించిన జగన్ అధికారం చేపట్టిన తర్వాత కార్మికుల కడుపు కొట్టే వి ధంగా రెడ్డి ఏజెన్సీ లాంటి బినామీ ఏజెన్సీలను ఏర్పాటు చేసి కార్మికుల కడుపు కొట్టడం అంటే మాట తప్పి మనమంతా తిప్పడమే అని వారు విమర్శించారు, అగ్రిమెంట్ ప్రకారము వారాంతపు సెలవులు అమలు చే




యాలని ఉన్న అమలు చేయకుండా సెలవు అడిగిన వారిని డబ్బులు ఇ చ్చి బదులు డ్రైవర్ని ఏర్పాటుచేస్తేనే సెలవు తీసుకోవడానికి అవకాశం ఉం టుందని వారు తెలిపారు, చైతన్యంతో కార్మికులు జీతాలు వారి హక్కులు అడగిన కార్మికులను ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు వేధిస్తూ పని నుండి అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు, వేధింపుల కారణంగానే ఇ ద్దరు కార్మికులు చనిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారిని మున్సిపల్ అధికారులు గాని ఏజెన్సీ వారు గాని ఆదుకోన లేదని బాధ వ్యక్తం చేశారు, అక్రమంగా అకారణంగా తొలగించిన రఘును,చరణ్ తేజ లకు డ్యూటీ ఇవ్వకుండా వేధిస్తున్నారని గుర్తు చేశారు,కార్మికులకు పెండిం గ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం జీతం ఈ ఎస్ఐ,పిఎఫ్, వీక్లీ ఆఫ్‌లు, అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోనికి తీసుకొని, పని భద్రత కల్పించాలని అలాగే మున్సిపల్ అధికారులు, రెడ్డి ఏజెన్సీ సూప ర్వైజర్ల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు, ఈ సమస్యలు త్వర గా పరిష్కారం కాకపోతే క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేయవలసి వ స్తుందని వారు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్లు అందరూ ఆటోలు నిలిపి పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం వడ్డీలేని వ్యక్తిగత లోన్లు ఇచ్చి ఆదుకోవాలి




కర్నూలు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: వీధివిక్రయదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.కర్నూలు నగరంలో ఏఐటీయూసీ జి ల్లా ఆఫీస్ నందు వీధివిక్రయిదారుల సమావేశం జరిగినది ఈ సమావేశ మునకు ఏపీ వీధివిక్రయిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. వెంకటేశ్వర రావు ముఖ్యులుగా హాజరైనారు ఈ సమావేశానికి ఏపీ వీధి విక్రయదారు ల రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ కర్నూలు సిటీ స్ట్రీట్ వెండర్ కమిటీ ప్రెసిడెంట్ డి. శ్రీనివాసరావు అధ్యక్షులుగా ఈ సమావేశం జరిగినది ఈ సమావేశం లోఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునేప్ప ఏఐటీయూసీ కర్నూల్ నగర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అలాగే సిటీ డిప్యూటీ సెక్రటరీ రా మాంజనేయులు వీధివిక్రయదారుల కర్నూలు నగర కార్యదర్శి కర్నూల్ స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులు సి మహేష్ పాల్గొన్నారు వీధి విక్రయిదారు ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి విక్ర యిదారులు వీధి వీధి మరియు బస్టాండు రైల్వే స్టేషన్ కలెక్టర్ ఆఫీస్ ఎ మ్మార్వో ఆఫీస్ దగ్గర హాస్పిటల్ మొదలగు ముఖ్య కూడలిలో అపార్ట్మెం ట్‌లో తిరుగుతూ ముఖ్య కూడళ్లలో వ్యాపారాలు సాగిస్తూ రాష్ట్రానికి కేం ద్రానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కోట్లల్లో పన్ను రూపంగా చెల్లిస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారిదిగా ఉండి రైతులకు ప్రజలకు వారిది గా ఉండి వాళ్లకు అవసరమైన వస్తువులు సరసమైన ధరలకు అందిస్తున్నా రు అందులో భాగంగా మీరు ముఖ్య కూడళ్లలో కూరగాయలు మరియు అరటి పళ్ళు ఆపిల్ పళ్ళు బత్తాయి పళ్ళు సపోటా సీతాఫలం తాటి నుంజ లు పోరకలు మాపులు చెంబులు మహిళలకు ఉపయోగపడే రిబ్బన్లు నైటీ లు చాపలు కుర్చీలు మరియు గార్డెన్లో నాటుకోవడానికి ఉపయోగపడే మొక్కలు వస్తువులు అలంకరణకు ఉపయోగపడే వస్తువులు పూసలు దం డలు చెవి దుద్దులు గాజులు బొట్టు బిల్లలు మరియు మొదలగు సీజన్ పండ్లు తర్వాత పాలు మజ్జిగ సోడా తిరు బండారాలు టీ కాఫీ ఇడ్లీ దోశ మొదలగు పాలు మొదలుకొని పేపరు గ్యాస్ సిలిండర్ ఇంటింటికి సమ యానికి చేర్చి వారికి సరసమైన ధరలకు ఇచ్చి మనల్ని పొందుతున్న వీరి కి రక్షణ లేదు రక్షణ కోసం ముఖ్యకుడల్లో షెడ్లు నిర్మించి వీరికి వడ్డీ లేని రుణాలు సొంత పూచికచిపోయి ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కోరారు లేనిపక్షంలో వచ్చే నెలలో మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేస్తా మని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ వీధివిక్రయిదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారి కుటుం బాలకు భీమా పథకం వర్తింపజేయాలని అలాగే ఇల్లు లేని వారికి ఇల్లు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వీధివిక్రయదారులకు అవసరమైన తోపుడుబం డ్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలోఅన్న మల్లన్న ఇర్మియ గౌస్మియా, కర్నూల్ వీధి వ్యాపారస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జనం

బేతంచర్ల, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : మండల పరిధిలో సిమెం ట్ నగర్ రంగాపురం కొలుములపల్లి బలపాల పల్లె ముద్దవరం పరిధిలో 35 గ్రామాలలో గ్రామాలలో నిమర్జనం నిర్వహించారు వినాయక చవితి పండుగను రెండు రోజులు గణపతి స్వామికి పూజలు నిర్వహించి మూడు రోజు నిమర్జనం కార్యక్రమానికి యువకులు గ్రామ పెద్దలు ప్రజలు భక్తిశ్ర ద్ధలతో వినాయక నిమర్జనం చేశారు నిమజ్జన కార్యక్రమంలో ఏ టువంటి అవాంఛనీలు జరగకుండా ఎస్పీ బ్రాంచ్ సిఐ ప్రియతమ రెడ్డి ఎస్ఐ శివ



శంకర్ నాయక్ పరవేక్షణలో పోలీస్ సిబ్బంది నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగన్‌వన్నీ పచ్చి అబద్దాలే




కర్నూలు, సెప్టెంబర్ 20. మనం న్యూస్ : కర్నూలు జిల్లా లోని చెరువులకు నీళ్ల మళ్లించేందుకు నారా చంద్రబాబునా యుడు టిడిపి ప్రభుత్వంలో 2018 సం,,లో 33 కోట్లు.2019లో 22.43 కోట్లు ఖర్చు చేశారు. రెండు సంవత్సరాలలో 56.36 కో ట్లు ఖర్చు చేయడం జరిగింది. కేటాయించిన నిధులలో వన్ బై ఫోర్త్ నిధులు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేశారు. 80 % వ రకు పనులు చేయడం జరిగింది.తెలుగుదేశంపార్టీ జాతీయ ఉ పాధ్య6అలు కొట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఈ రోజు జిల్లా తె లుగుదేశంపార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. గత ప్రభుత్వం కేవలము జీవో విడుదల చేసి, టెంకాయ మా త్రమే కొట్టారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డోన్ బహిరంగ సభలో చెప్పటం పచ్చి అబద్ధం.కేవలం 0.5 టి. యం.సి.ల నీటికి 50 కోట్లు ఖర్చుచేశాననీ చెప్పే ముఖ్యమంత్రి జగన్ 20 టి.యం.సి.ల నీటి సామర్థ్యం గల గుండ్రేవులను ఎం దుకు విస్మరించారనీ ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి పొ రుగు రాష్ట్రం ఎలా నీటిని ఉపయోగించుకుంటుంది, మన రా ష్ట్రానికి ఏవిధంగా నష్టం వాటిల్లుతుందనే అంశము మీ దష్టికి తీసుకొని వస్తున్నాను. జిల్లాలో నీటి ప్రాజెక్టులపై ఏ మాత్రం అవగాసన లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నోటికి వ చ్చింది మాట్లాడటం మంచి పద్ధతికాదనీ, వై.సి.పి. ప్రభుత్వం లో మొత్తం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజాసంక్షేమం ప ట్టదనీ, నిన్న నిర్వహించిన ముఖ్యమంత్రి సభ పూర్తిగా పే యిల్ అయిందనీ అన్నారు. చంద్రబాబు నాయుడుని అరెస్టు చే యించి సంతోషపడుతున్న ముఖ్యమంత్రి తాను ఖైదీ కనుక అందరిని ఖైదీలుగా చూడాలన్న కోరికతోనే అరెస్టుకు పూనుకు న్నారనీ, వారు త్వరలోనే బయటకు వస్తారనీ తెలిపారు.ఈ కా ర్యక్రమంలో పార్టీ కోడుమూరు ఇన్చార్జ్ అకెపోగు ప్రభాకర్, రా ష్ట్ర కార్యదర్వులు పి.జి. నర్సిం హులు యాదవ్, పార్టీ నాయకు లు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, సత్రం రామక్రిష్ణుడు,ఎ.వై.యన్. బా బురాజ్ సి.బి.ఆదిత్యారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని
- 20వ వార్డులో రూ.1.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కల్లూరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : నగర శివారుల్లో నూతనంగా ఏర్పడిన కాలనీల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కా టసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం 20వ వార్డులో అరుంధతి నగర్, బద్రీనాథ్ కాలనీల్లో రూ.70 లక్షలతో మెటల్ రోడ్ల నిర్మాణానికి, రూ.40 లక్షలతో ధనలక్ష్మి నగర్ పార్కు అభి వృద్ధి చేయడానికి మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక స దుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత ప్ర భుత్వం మాదిరి కమీషన్ల కోసం ఎక్కడా కూడా నాసిరకం ప నులు చేయడం లేదన్నారు. నగరంపై ముఖ్యమంత్రి వైయస్ జ గన్ ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నారని కొనియాడారు. ఎ మ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అ భివృద్ధిలో కూడా రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. పనులు నా ణ్యతతోనే చేపడుతున్నామని, గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దోచుకున్న వారందరిలో 'బాబుకు పట్టిన గతే పడుతుందేమో' అనే భయం నెలకొందన్నారు. కల్లూరు అర్బన్ వార్డులో పెద్ద ఎత్తున అభివద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కా ర్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, వైజ అరుణ, లక్ష్మీకాంత రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎస్.ఈ. పి.వి. శేషసాయి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్ధ న్, ట్యాప్ ఇంస్పెక్టర్ రఫిక్, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు, నాయకులు ఎన్.గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, శ్రీ ను, ఎస్.కే. యూనూస్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# హామీలను అమలు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే

- మంత్రి ప్రశాంత్ రెడ్డి
- పడగల్‌లో డబుల్ బెడ్ రూంల సముదాయం ప్రారంభం

భీంగల్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): ఆచరణకు సాధ్యం కాని వాగ్దానాల జోలికి వెళ్లకుండా ప్రజలకిచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేసి చూపిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయాన్ని బుధవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అట్టహాసపంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పొంగించారు. నూతన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకే సముదాయంలో అన్ని వసతులతో 96 రెండు పడక గదుల ఇళ్లను నిర్మించగా, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 2బీహెచ్ కె సముదాయానికి కేసీఆర్ కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ పథకంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 2బీహెచ్ కె నిర్మాణాల కోసం రూ. 6.29 కోట్లు వెచ్చించామని, అన్ని వసతులతో కాలనీ సుందరంగా రూపొందిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ప్రాంగణంలో అందుబాటులో ఉన్న స్థలంలో త్వరలోనే మరో 32 డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టించి రెండవ విడతగా అర్హులకు అందిస్తామని ప్రకటించారు. సొంత జాగా కలిగి ఉన్న మరో62 మందికి గృహలక్ష్మి పథకం కింద రూ. మూడు లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం చేస్తామని భరోసా కల్పించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పేదవారికే ప్రాధాన్యత తప్ప, పైరవీలకు ఏమాత్రం అవకాశం ఉండదని మంత్రి స్పష్టం చేశారు. మలివిడత ఉద్యమం సందర్భంగా ఎంతో బలవంతులైన తెలంగాణ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని ఉద్యమనేత కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి కొంత ఆలస్యమైనప్పటికీ అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఏమాత్రం వెరవకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అసాధ్యాలను సైతం సుసాధ్యం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ నిర్మాణాలే ఇందుకు నిదర్శనం అని మంత్రి ఉదహరించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, ఆసరా పెన్షన్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీడీ కార్మికులకు పెన్షన్ వంటి పథకాలు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పాలనకు అద్దం పడుతున్నాయని అన్నారు. రైతు బంధు పథకం కింద రూ. 73 వేలు కోట్ల నిధులను, రైతు రుణమాఫీ కింద రూ. 36 వేల కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక్క పడగల్ గ్రామంలోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం తెలంగాణ ప్రభుత్వం 71 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని వివరించారు. గ్రామంలోని 1090 మంది లబ్ధిదారులకు ఆసరా పథకం కింద 16.19 కోట్ల రూపాయల పెన్షన్లు, కల్యాణలక్ష్మి పథకం ద్వారా 187 మందికి కోటీ 76 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 152 మందికి 74.85 లక్షలు, రైతు బంధు కింద 10.46 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని వివరించారు. ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే, వారికి కూడా తరతమ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరిగా లబ్ధి చేకూరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఓ సింహాచలం, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వర్షిణి రాజ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.








## ఎమ్మార్పీఎస్ దీక్షలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి మద్దతు




బోధన్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బోధన్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కమిటి అధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలకు మద్దతుగా బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు దీక్షలో పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోఅంబేద్కర్ చౌరస్తాలో 5వ రోజు కొనసాగుతున్న దీక్షలో గుఱ్రాల విహెచ్పిఎస్ బోధన్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య, చాకలి సాయిలు, పద్మశాలి గంగాధర్ పంతులు, ముదిరాజ్ రుకుమవ్వ, కురుమే పోశెట్టి,కుమ్మరి సాయిబాబా, నీరడీ పద్మ మాల, బోయి సాయిలు, రెడ్డిక సవిత, బోయ రాజశేఖర్ లతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాదిగ, పట్టణ అధ్యక్షులు అబ్బయ్య మాదిగ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



వేల్పూర్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): సిఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై భీంగల్ మండలం దేవక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచ్ రాజ గంగారాం ఆయన అనుచరులు, బిజెపికి చెందిన లకావత్ సంతోష్‌తో పాటు సుమారు 50 మంది బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత్ రాష్ట్ర సమితిలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. కేసిఆర్‌కు, తనకు మద్దతుగా నిలవాలని స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరిన వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఇటీవల కొంత మంది ఊర్ల మీద పడి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు కేసిఆర్ పాలనపై ఆలోచన చేస్తున్నారన్నారు. అక్కడ మధ్యలో వచ్చిన వారి ఆధిపత్యంతో విసిగిపోతున్నారని, కేసిఆర్ జనరంజక పాలనకు ఆకర్షితులై సీనియర్ కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాది కాదు, చంద్రబాబు వాది అని ఎద్దేవా చేసారు. దేవక్క పేట గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందన్నారు. దేవక్కపేట గ్రామంలో 500 మందికి 1200 ఎకరాల పోడు పట్టాలు అందించామని తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా కేసిఆర్ గారి సహకారంతో వందల కోట్లతో గ్రామాలను అభివృద్ధి చేశానని అన్నారు. ప్రతి గడపకు కేసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని,నియోజకవర్గంలో ఇటీవల పర్యటిస్తుంటే ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని,అబివృద్ధికి విజయ సంకేతం చూపుతూ యువత నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని అన్నారు. బాల్కొండను బంగారుకొండలా తీర్చి దిద్దడమే నా ధ్యేయమని మంత్రి వేముల పునరుద్ఘాటించారు.


## సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన కౌశిక్ రెడ్డి




ఇల్లందకుంట, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి బండమడుగు రహదారి వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతితో కలిసి ప్రారంభించారు. అనంతరం కౌషిక్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పురాతన దేవాలయం మరుగున పడిపోయిందని, ఈ ఆలయాన్ని మినీ యాదాద్రిగా ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రూపొందిస్తానన్నారు. ఆ సీతారాములు ఆశీస్సులతో ఇల్లందకుంటను టెంపుల్ సిటీగా మారుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## రసమయి నోరు అదుపులో పెట్టుకో

- కవ్వంపల్లిని విమర్శిస్తే ఊరుకునేది లేదు
- జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకన్న



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుల వెంకన్న హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నుస్తులాపూర్‌లోజరిగిన బహిరంగ సభలో రసమయి కవ్వంపలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. రసమయి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ప్రజల నుంచి వస్తోన్న వ్యతిరేకతను తట్టుకోలేక మతిభ్రమించిన వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే స్థాయిని మరిచి ఆ పదవిని కించపరిచే రీతిలో వ్యాఖ్యలకు పాల్పడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని వెంకన్న పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తోన్న వ్యతిరేకత వల్ల ఓటమి భయం పట్టుకున్న బాలకిషన్ అర్థం పర్థం లేని వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇక ముందు తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరుగనీయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసే ఐలయ్య, పెద్ద లింగాపూర్ ఎంపీటీసీ సభ్యులు కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రజు సంతోష్, పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, అంజయ్య అనిల్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలతో బిఆర్ఎస్‌లో గుబులు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

భీంగల్, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బిఆర్ఎస్ నేతల్లో గుబులు చోటు చేసుకుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం భీంగల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొదిరి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటేనన్నారు. సెప్టెంబర్ 17న కాంగ్రెస్ పార్టీ సభను భగ్నం చేయాలనే ఉద్దేశంతో వారంతా కలిసి వేరువేరుగా సభలు నిర్వహించారని ఆరోపించారు. కాంగ్రెస్ విజయభేరి సభను నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేసినా ప్రజలు విజయ బేరి సభకు పోటెత్తారన్నారు. విజయభేరి సభ విజయవంతం కావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు ఆ పార్టీ నాయకుల్లో గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయన్నారు. ముఖ్యంగా జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డికి ప్రశాంతత లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీమ్ తో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని బెంబేలెత్తిపోయిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు ఆచరణకు సాధ్యం కావంటూ అబద్ధపు ప్రచారానికి తెర లేపారని, కానీ ప్రజలెవరు వారి మాటలను నమ్మే పరిస్థితులు లేరన్నారు. కొన్ని నెలల క్రితం కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవే హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే హామీలన్నింటిని నెరవేర్చిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో కూడా సరిగ్గా అదే ఫలితం పునరావృతం అవుతుందని కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జీవన్, పట్టణాధ్యక్షులు నరసయ్య, ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్, కుంట రమేష్, కే.రాజు, గోపాల్, కల్పనా దేశాయ్, చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర, హఫీజ్ ,వాక మహేష్,శివ,సాదుల, బొర్రన్న,అశోక్, శేఖర్, భాస్కర్,లింబాద్రి, బద్దం అవినాష్ ,మహేష్, నితీష్ రెడ్డి, చెంగల్ రాజు, సాగర్, సురేష్, రవి, సాయిలు, నరసయ్య, జేమ్స్, గణేష్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో జిల్లా అధికారుల భేటీ






నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథితో జిల్లా ఉన్నతాధికారులు బుధవారం భేటీ అయ్యారు. పొరుగునే ఉన్న నిర్మల్ జిల్లా బాసరలో గల ట్రిపుల్ ఐ.టీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రేరణ కల్పించే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బుధవారం బయలుదేరి వెళ్తూ, మార్గమధ్యంలో గల నిజామాబాద్ రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో కొద్దిసేపు బస చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీసీపీ జయరాం, జెడ్పీ సీఈఓ గోవింద్ తదితరులు స్వాగతం పలికి కమిషనర్ పార్థసారథితో భేటీ అయ్యారు. పలు అంశాలపై జిల్లా అధికారులతో చర్చించిన కమిషనర్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గెస్ట్ హౌజ్ కు చేరుకున్న కమిషనర్ పార్థసారథి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐ.టీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

## మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

- టిజిబికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

మంచిర్యాల, సెప్టెంబర్ 20, (మనం న్యూస్): మెడికల్ కార్డు తీసుకోని సింగరేణి మాజీ ఉద్యోగులకు డిసెంబర్ 31వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిన నేపధ్యంలో ఇదే చివరి అవకాశంగా భావించి దరఖాస్తులు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత వైద్యం కోసం మెడికల్ కార్డ్ గతం లో వివిధ కారణాలతో తీసుకోని కొందరు మాజీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మెడికల్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ వరకు చివరి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణిలో ఏ వేజ్ బోర్డ్‌లో దిగిపోయినా కూడా 40 వేల రూపాయలు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పటికే కొంత మంది గతంలో పేర్కొన్న విధంగా 20 వేలు చెల్లించి హెల్త్ కార్డు తీసుకున్నారని వారు ఇంకా 20 వేలు చెల్లించాలన్నారు. గతంలో 5 లక్షల వరకే హెల్త్ కార్డు ద్వారా ట్రీట్ మెంట్ బయట కార్పొరేట్ ఆసుపత్రులలో ఇచ్చేవారని ఇపుడు 8 లక్షల వరకు ట్రీట్ మెంట్ ఇస్తారని, కొత్తవారు ఐతే 40 వేలు, పాత వారు మిగిలిన 20 వేలు చెల్లించి హెల్త్ కార్డు తీసుకోవాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం ఈ నెల 16న ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం తమ యూనియన్ తరపున ఆగస్ట్ లో ఇచ్చిన రిప్రజెంటేషన్ ప్రకారం ఇదే చివరి అవకాశం అని, కోల్ ఇండియాలో ఇచ్చిన ప్రకారం సింగరేణి మాజీ కార్మికులకు కూడా ఇస్తారని అన్నారు. రిటైర్, మెడికల్ అన్ పిట్, గోల్డెన్ హ్యాండ్ షేక్, చనిపోయిన తదితర కారణాలతో వివిధ రకాల వేజ్ బోర్డు కు సంబంధిన వారు ఎవరైనా దరఖాస్తు అన్నారు. పూర్తి వివరాలు తాము పనిచేసిన చోట గని లేదా డిపార్టుమెంటు, జిఎం.ఆఫీస్‌లలో సంప్రదించి డబ్బులు కట్టాలని సూచించారు. ఇంకా ఎలాంటి సందేహాలు, అనుమానాలు ఉన్నా లోకల్‌గా ఉన్న తమ యూనియన్ నాయకులను కలుసుకుంటే వారు మీకు అవసరమైన సలహాలు ఇస్తారని అన్నారు. సింగరేణి ఇచ్చిన సర్క్యులర్ లో కొచెం కన్ఫ్యూషన్ ఉన్నట్టు తనకు అనిపించిందని, అదేమిటంటే కేవలం 10 వ వేజ్ బోర్డు వాళ్ళకు మాత్రమె అవకాశం ఇచ్చారని తమకు ఇవ్వారా అని ఫోన్లు చేసారని, అది వాస్తవం కాదని ఏ వేజ్ బోర్డు లో దిగిపోయిన వారైన 40 వేల రూపాయలు కట్టి హెల్త్ కార్డు స్కీంలో చేరి కార్డు పొందవచ్చని క్లారిటీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇంకో విషయం కూడా తన దృష్టికి ఈ సర్క్యులర్ లో వచ్చిందని హెల్త్ కార్డు 5 లక్షల నుంచి 8 లక్షల వరకు పెరిగినట్లు అందులో లేదని, ఈ విషయాన్నీ సి.పి.ఆర్.ఎం.ఎస్.సభ్యులను, ఐ.ఆర్.జనరల్ మేనేజర్‌లకు విన్నవిస్తే అవి కూడా కల్పిస్తామని చెప్పారని, కావున మాజీ ఉద్యోగులు హెల్త్ కార్డును పొందడానికి వచ్చిన ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసు నిందితుల అరెస్టు

- 24 గంటల్లోనే చేదించిన ఎన్టీపిసి పోలీసులు



గోదావరిఖని, నవంబర్ 20, (మనం న్యూస్): ఈ నెల 18న ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్య హత్య కేసు నిందితులను పోలీసులు 24 గంటల్లోపు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి రెమా రాజేశ్వరి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆమె కథనం మేరకు. కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల లింగయ్య భూ వ్యాపారంలో స్థిరపడ్డాడు. అదే గ్రామానికి చెందిన మేకల కుమారస్వామి కూడా భూ వ్యాపారం, పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. లింగయ్య అతి కొద్ది సమయంలో ఎదగడాన్ని చూసి జీర్ణించుకోలేక అతని అడ్డు తొలగించాలని కుమారస్వామి హత్యకు పథకం పన్నాడు. కుమారస్వామి దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్న దర్మారపు అనిల్‌కు ఈ విషయం తెలియజేసి, తనకు సహకరించాలని కోరాడు. ఆ తర్వాత తన సమీప బంధువైన కమాన్ పూర్ గ్రామానికి చెందిన కట్ల శంకర్‌ను సంప్రదించి అతనికి కూడా విషయం తెలియజేసినాడు. తర్వాత అతని మిత్రుడు ప్రస్తుతం కరీంనగర్ లో ఉంటున్న విద్యాసాగర్‌కు కూడా ఇందులో సహకరించవలసిందిగా కోరాడు. కుమారస్వామి కోరిక మేరకు లింగయ్యను హతమార్చడానికి వారు ముగ్గురు అంగీకరంచారు. అప్పటినుంచి మృతిని కదలికలపై నిఘా ఉంచి, ఈ నెల 18న సాయంత్రం తన పెంపుడు కుక్కతో వాకింగ్ వెళ్ళిన లింగయ్యపై వేట కొడవళ్ళతో దాడి చేసి అతి కిరాతకంగా నరికి చంపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. హత్యలో పాల్గొన నిందితులను 24 గంటల్లోపు అరెస్టు చేసినట్లు సిపి వెల్లడించారు. హత్య కేసులో నిదితులను 24 గంటల్లో అరెస్టు చేసిన ఎన్టిపిసి పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస్, రామగుండం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎన్‌టిపిసిఎస్ఐ జీవన్, అంతర్గాం ఎస్ఐ సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## భూహక్కు పత్రాల పంపిణీ త్వరితగతిన చేపట్టండి

- భూరక్ష (సరిహద్దు రాళ్లను) వేగవంతంగా పూర్తి చేయండి : సర్వే కమీషనర్ సిద్ధార్థ్ జైన్



కర్నూలు, సెప్టెంబరు 20, మనం న్యూస్ : భూహక్కు పత్రాలను పంపిణీ త్వరితగతిన చేపట్టండంతో పాటు భూరక్ష (సరిహద్దు రాళ్లను) వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే కమీషనర్ సిద్ధార్థ్ జైన్ జాయింట్ కలెక్టర్‌కు సూచించారు.బుధవారం విజయవాడ కమీషనర్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా రీసర్వే పనుల పురోగతి పై సర్వే కమీషనర్ సిద్ధార్థ్ జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే కమీషనర్ మాట్లాడుతూ రీసర్వే పనుల వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు ప్రింట్ అయి వచ్చిన భూహక్కు పత్రాలను రైతులకు అందజేయాలన్నారు. అదే విధంగా భూ రక్ష (సరిహద్దు రాళ్లను) కూడా వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కు సర్వే కమీషనర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రీసర్వే పనులలో భాగంగా ఇచ్చిన వారాంతపు లక్ష్యాలను గడువు లోపల పూర్తి చేస్తున్నామని సర్వే కమీషనర్ కు వివరించారు. అదే విధంగా ఫేజ్-3 రీ సర్వేలో భాగంగా 160 గ్రామాలను రీసర్వే జరుగుతుందని కూడా తెలిపారు.సమావేశంలో సర్వే ఏడి విజయ సారథి, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టరు నాగ ప్రసన్న లక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు రమాకాంత్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్, ఐదుగురు హోంగార్డ్స్ సస్పెండ్

- జిల్లా ఎస్పీ రఘువీరా రెడ్డి




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 20. మనం న్యూస్: నంద్యాల జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైల దేవస్థానం నందు 18-09-2023 వ తేదిన పోలీసు డిపార్ట్మెంట్‌కు సంబంధించిన ఒక కానిస్టేబుల్ ఐదుగురు రెగార్డ్స్‌లు పేకాట ఆడుతున్నారని సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరా రెడ్డి దానిపై స్పందించి పోలీస్ అధికారులతో సంబంధిత వీడియో పై నివేదిక తీసుకుని పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన వారిని సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.చట్ట విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదు అన్నారు.

## ఎనిమిదవ రోజు టిడిపి రిలే నిరాహార దీక్షలు



పత్తికొండ సెప్టెంబర్ 20, మనం న్యూస్: పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కేఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో 8వ రోజు రిలే నిరాహార దీక్షలో బుధవారం మైనార్టీ నాయ కులు గుండు ఫక్రుద్దీన్ మీరా హుస్సేన్‌లు కూర్చున్న వారికి టిడిపి నాయకులు సాంబ శివారెడ్డి ముత్యాల తిరుపాల్ బత్తిన లోక నాథ్ పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఖండిస్తూ బాబు తోడుగా ఒక్క నియంత పైహా పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలో 8వరోజు నియోజక వర్గ మైనార్టీ కమిటీ వారు నిరాహారదీక్ష శిబిరం వద్ద దీక్షలు చేపడుతున్న వారికీ సంఘీ భావం తెలుపుతూ పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దీక్షలో కూర్చున్న మైనార్టీ నాయకులు రహంతుల్లా, ఏ ఫక్రుద్దీన్, బి.ఖాసింవలి, కేమ భాష ఉస్మాన్ భాష, అంగధాటి హుస్సేన్, పీర్ మోదిన్, రజాక్, ఎస్ అల్లాబాకాష్, రహిమన్, రోషన్, జి రఫీ, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు

జూపాడు బంగ్లా సెప్టెంబర్ 20, (మనం న్యూస్) : జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ మండ్లేం భాస్కరపురం గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయకునికి విశేష పూజలు నిర్వహించి ఆయా గ్రామాల్లో వీధుల వెంట ఊరేగించారు. జూపాడు బంగ్లా మండల కేంద్రంలో కేసీ కెనాల్ కాలువ వద్ద నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లను తాసిల్దార్ బి. పుల్లయ్య యాదవ్ ఇన్చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఏఎస్ఐ మేరీ జయంతి ఎంపీపీ సువర్ణమ్మ పంచాయతీ సెక్రెటరీ సామేలు మండల అధికారులు పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి



- మండల స్థాయి స్పందనకు 101 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 20. మనం న్యూస్ : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలో ప్రజా సమస్యలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని మండల స్థాయి, సచివాలయ స్థాయి అధికారులు చిత్తశుద్ధితో చురుకుగా పనిచేసి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బండి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సవటూన్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలంలో రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక సమస్యలు వస్తున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. స్పందనలో దాదాపు 100కు పైగా దరఖాస్తులు వచ్చాయని సక్రమంగా పనిచేసి పరిష్కరిస్తే ఇన్ని దరఖాస్తులు రావని సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి వచ్చే సమావేశానికి సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నారు. నిబంధనల మేరకు అవకాశం ఉన్నంత వరకు పరిష్కరించాలన్నారు. ప్రతి సచివాలయంలో స్పందనకు సంబంధించి మూడు రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. క్రింది స్థాయి సిబ్బందిలో చాలా గ్యాప్ ఉన్నట్లు స్పష్టమవుతోందని కారణాలు చెప్పకుండా సరి చేసుకుని సమస్యలను పరిష్కరించే దిశలో పనులు చేయాలన్నారు.మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు1) బండి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన అనురాధ స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల వెనుక ప్రాంతం లో తట్టుగా ఉన్నందువల్ల నీరు నిల్వ ఉండి పిచ్చి మొక్కలు పెరిగి పాఠశాల లోపలికి పాములు ప్రవేశిస్తున్నాయని... పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా త్వరగా వాటిని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2)బండి ఆత్మకూరు మండలం జి.లింగాపురం గ్రామ వాస్తవ్యుడు నూరుల్లకు పెద్దల నుండి వచ్చిన పొలం సర్వే నంబర్ 633 ను అనుభవం మీద పొలం సాగుచేసుకుంటున్నానని.... కానీ ఆ పొలానికి కొలతలు, హద్దులు చూపించి పాసువుక్కులు ఇప్పించగలరనీ కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించుకున్నారు.3) బండి ఆత్మకూరు మండలం శింగవరం కాపురస్తుడు రాముడు ప్రభుత్వం ఇచ్చిన సర్వే నంబర్ 5.64 లో 0.50 సెంట్ల భూమిని సాగు చేసి జీవనం సాగిస్తున్నానని.... ఆ భూమిని తన పేరు మీద ఆన్లైన్‌లో మరియు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నాడు.మండల స్థాయి స్పందన కార్యక్రమంలో 101 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.





## నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవు

- సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలి
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : రీ సర్వేకి సంబంధించి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియలో నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.జి.సజన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్‌లు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, హౌసింగ్, పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీర్లతో రీ సర్వే, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టోన్ ప్లాంటేషన్‌కు సంబంధించి సాధించిన పురోగతిపై ఆర్డీవో లు, తహశీల్దార్లపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత శనివారం లోపు పూర్తి కావలసిన లక్ష్యాలను ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. రీ సర్వే ప్రక్రియ ను ప్రాధాన్యతా అంశంగా పరిగణించడం లేదని, ఇలా అయితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు గత మూడు రోజుల నుండి రీ సర్వే పనులలో జీరో పురోగతి నమోదు చేసిన వారి వివరాలను తనకు సమర్పించాలని జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. ప్రోగ్రెస్ చూపించని అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ అంశంపై రెవెన్యూ సిబ్బందితో ఫిజికల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని జెసికి సూచించారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్‌కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు ఎక్కువ ఉన్నప్పటికీ కూడా పురోగతి తక్కువగా ఉందని, నిర్లక్ష్యం వహించకుండా తగిన ప్రణాళిక రూపొందించుకొని ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈలను ఆదేశించారు. గ్రౌండింగ్ పర్సంటేజ్‌కి సంబంధించి హాలహర్వి మండలంలో ప్రోగ్రెస్ తక్కువగా ఉందని, ఈ మండలంపై ప్రత్యేక దష్టి సాధించాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీఓ, తహసీల్దార్ లను ఆదేశించారు. స్టోన్ ప్లాంటేషన్‌కి సంబంధించి 2000 కి పైగా ఉన్న మండలాల్లో సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్‌లు ప్రణాళిక రూపొందించి పూర్తి చేయాలని ఆదేశించారు. స్టోన్ ప్లాంటేషన్ పూర్తయిన గ్రామాల నుండి రోవర్లు తీసుకుని పని చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవన్నారు. భూ హక్కు పత్రాలు పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్తగా భూ హక్కు పత్రాలు వచ్చిన అన్ని మండలాలు కూడా పంపిణీ మొదలు పెట్టాలని, పంపిణీ చేయలేని వాటికి ఎందుకు పంపిణీ చేయలేకపోయారో కారణాలు చెప్పాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఆదోని మండలంలోని బైచిగేరి, దయ్యాలగూడెం, కోసిగుండ మండలంలోని నూరు, కౌతాళం మండలంలోని తోవి, హాలహర్వి మండలంలోని కురలేహళ్లి గ్రామాలు గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించలేకపోయారని,.వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత తహసిల్దార్లను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో ఇంచార్జి హౌసింగ్ పిడి సిద్ధలింగ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసిన పంటలను పరిశీలన చేసిన ఏవో



జూపాడు బంగ్లా సెప్టెంబర్ 20 (మనం న్యూస్ ) : జూపాడుబంగ్లామండల వ్యవసాయ అధికారి బి.కష్ణారెడ్డి 80 బన్నూరు గణపురం గ్రామాలలో వేసినటువంటి వివిధ పంట నమోదు చేసిన పంటలను పరిశీలించడం జరిగింది అలాగే రైతు భరోసా కేంద్రం నందు రైతులను సమావేశపరిచి వారికి వరి పంట వేయకుండా తక్కువ కాలపు ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్ష బావ కారణంగా కే సి కెనాల్ కు నీరు తక్కువగా ఉన్నందున వరి పంట వేసుకుంటే రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని వారికి తెలియజేయడం జరిగింది రైతులు పంట వేసిన ప్రతి పొలమును పంట నమోదు చేసుకుని ఈ కేవైసీ కూడా ఈనెల ఆఖరిలోపు పూర్తి చేసుకోవడం వలన రైతులకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి బి కష్ణారెడ్డి పంట నమోదు చేసిన పొలాలను క్షేత్ర పరిశీలన కొరకు కులాలను సందర్శించడం జరిగింది ఖరీఫ్ సీజన్ నందు ఇంకా పొలం నందు విత్తనాలు వేయని రైతులకు పంట దెబ్బ తిన్న రైతులకు ప్రభుత్వం 80% సబ్సిడీ కింద విత్తనాలను తమ గ్రామాల నందు రైతు భరోసా కేంద్రంలో విత్తనాల కొరకు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిజాయితీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం

- టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి నిజాయితీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 25 వ వార్డు బిర్లా గడ్డలో ఆయన బాబు ష్యూరిటీ. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. టిడిపి సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించి, చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఆయన్ను అరెస్టు చేశారన్నారు. నిజాయితీగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి తప్ప ఆయనకు వేరే ఆలోచన లేదన్నారు. నగర శివారులోని పుల్లారెడ్డి కాలేజీలో ఏర్పాటుచేసిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సందర్శిస్తే వాస్తవాలు తెలుస్తాయని తెలిపారు. టిడిపి నేతలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ప్రజలందరూ ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో అభివద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు రాజశేఖర్ యాదవ్, చరణ్ కుమార్ యాదవ్, బంగ్లా రమణ, నాగయ్య, మద్దిలేటి, బాలు, సుధాకర్ రెడ్డి,కల్లు శీను, మధు, సత్యరాజు, శెట్టి రమణ, మోషే సంధ్య, బాలు, రూబెన్, కిరణ్, బాషా, పవన్, అఖిల్, షామెల్, తదితరులు పాల్గొన్నారు.

# గార్గేయపురం క్రీడాకారులకు హాకీ కిట్స్ పంపిణీ



గార్గేయపురం, సెప్టెంబర్ 20, (మనం న్యూస్ ) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్గేయపురంలో పాఠశాల పూర్వపు విద్యార్థి, గ్రామ నివాసి, కర్నూలులో గీతాంజలి నర్సింగ్ కాలేజీ అధినేత శ్రీ పెరుగు విజయవర్ధన్ రెడ్డి పాఠశాల హాకీ క్రీడాకారులకు 20 వేల రూపాయల హాకీ కిట్స్‌ను అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెరుగు విజయవర్ధన్ రెడ్డి , అతిథిగా మాజీ జిల్లా వ్యాయామ సంఘము అధ్యక్షుడు విశ్వభారతి నర్సింగ్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటరాముడు, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా వ్యాయామ సంఘము ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తమ విద్యార్థులు హాకీలోను, కబడ్డీలోను రానిస్తున్నారని, 20 వేల రూపాయల హాకీ కిట్స్ ఇచ్చినందులకు విజయవర్ధన్ రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథి విజయ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో నే చదువుకున్నానని పాఠశాలపై మక్కువతో ఈ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు క్రీడల్లో విద్యార్థులను జాతీయ స్థాయిలో రాణించడం వల్ల ఇంకా రాణించాలని హాకీ కిట్స్ అందిస్తున్నానని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనవంతు సహాయం చేస్తానని తెలిపారు. చదువు కానీ క్రీడలు కానీ ఇష్టపడి కష్టపడి రాణించాలన్నారు, క్రీడలలో మంచి ప్రావీణ్యం కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయన్నారు. కష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో క్రీడలలో తర్ఫీదునిస్తూ ఇటు పాఠశాలలో అటు జిల్లాలో కార్యదర్శిగా పనిచేస్తూ శ్రమిస్తున్న ఫిజికల్ డైరెక్టర్. వెంకటేశ్వర్లు అభినందించారు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెరుగు విజయవర్ధన్ రెడ్డి కుటుంబం క్రీడలకు ఎంతో సేవ చేస్తున్నదని, వారి తండ్రి స్వర్గీయ స్వామిరెడ్డి గతంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారని వారి ఆత్మకు శాంతి కలగాలని ఒక్క నిముషం అందరూ మౌనం పాటించారు. పాఠశాలలో విద్యార్థులు గత సంవత్సరంలో పల్లవి, హిమబిందు, ప్రశాంత్ హాకీలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారని క్రీడాకారులకు హాకీ కిట్స్ అందించిన విజయవర్ధన్ రెడ్డి పాఠశాల తరుపున కతజ్ఞతలు తెలుపుతూ ఆగస్టులో క్రీడా దినోత్సవం సందర్భంగా కర్నూల్ స్టేడియంలో ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన హాకీ పోటీలలో విజేతలకు షీల్డ్‌లను మెడల్స్‌ను, అలాగే 20 వేల హాకీ కిట్స్‌ను విజయ వర్ధన రెడ్డి చేతులమీదుగా అందించారు. క్రీడా పరికరాలు అందించినందులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విజయవర్ధన్ రెడ్డిని, కష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు.

## ఆత్మ విశ్వాసం అభివృద్ధికి సోపానం

- మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ ఐ టి, సెంట్రల్ యూనివర్సిటీ లకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



కర్నూలు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఆత్మ విశ్వాసం అభివద్ధికి సోపానమని, దఢ సంకల్పం ఉంటే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన పేర్కొన్నారు. కల్లూరు మండలం చిన్న టేకూరులోనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీలకు ఎంపికైన 52 మంది విద్యార్థులను బుధవారం కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న టేకూరు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడి సిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీ లకు 52 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అని పేర్కొన్నారు. మెడిసిన్‌కు సంబంధించి 40 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా, ఇందులో 20 మంది మెడిసిన్ కు, 54 మంది విద్యార్థులకు గాను 32 మందికి ట్రిపుల్ ఐటీ, ఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీకి 32 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. గురుకుల కళాశాలలు వ్యక్తులుగా మరింత అభివద్ధికి గణనీయంగా దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే అత్మ విశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా దఢ సంకల్పంతో ముందడుగు వేయాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఏ.పి.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల సంస్థల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కింద చిన్న టేకూరు గురుకుల కళాశాల విద్యార్థి రూ.50 వేలు నగదు పురస్కారం అందుకున్నట్లు కలెక్టర్ కు వివరించారు. కర్నూలు జిల్లాలో ఎనిమిది గురుకుల కళాశాలలు ఉన్నాయని, ఇందులో మూడు బాలురకు సంబంధించినవి కాగా, ఐదు కళాశాలలు బాలికలకు సంబంధించినవని, అన్ని కళాశాలల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని ఆమె కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ప్రిన్సిపల్ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.




# భారత నెంబర్ వన్ ప్లేయర్ అయినా.. కష్టాలు తప్ప డబ్బులు లేవు!

ప్రస్తుతం దేశంలో క్రీడలకు బాగా ఆదరణ దక్కుతోంది. అన్ని క్రీడలపై ప్రజలు దృష్టి పెడుతున్నారు. రాణిస్తున్న క్రీడాకారులకు అండగా నిలబడుతున్నారు. కానీ ఇది పైకి కనిపిస్తున్న చిత్రమే. ఎంతగా రాణిస్తున్నా ఇప్పటికీ సరైన ఆర్థిక అండ లేని ప్లేయర్లు ఎందరో ఉన్నారు. వారిలో భారత నెంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నగాల్ ఒకడు. జర్మనీలోని నాన్సెల్ టెన్నిస్ అకాడమీలో కొంతకాలంగా శిక్షణ తీసుకుంటున్న అతను.. ఈ ఏడాది ఆరంభంలో అక్కడ ఉండేందుకు కూడా డబ్బులు లేక ఇబ్బంది పడ్డాడు. మిత్రుల సాయంతో తన ఆట గాడి తప్పకుండా జాగ్రత్తపడి, ఆ తర్వాత డబ్బులు సర్దుకొని జర్మనీలో తన ట్రైనింగ్ కొనసాగించాడు. ఏటీపీ టూర్‌కు వెళ్లేందుకు కేవలం ఒక్క కోచ్‌తోనే వెళ్లినా ఏడాదికి రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చు అవుతోందని సుమిత్ చెప్పాడు. దీంతో తనకు టోర్నమెంట్లలో వస్తున్న డబ్బులు మొత్తం ఖర్చయిపోతున్నాయని తెలిపాడు. ప్రస్తుతం తన బ్యాంక్ అకౌంట్లో కేవలం రూ.80 వేలు మాత్రమే ఉన్నాయని వాపోయాడు. 'ఇప్పుడు నా బ్యాంక్ అకౌంట్లో చూస్తే.. ఏడాది ఆరంభంలో ఉన్నట్లే 900 యూరోలు (సుమారు రూ.80 వేలు) మాత్రమే ఉన్నాయి. నాకు కొందరు సాయం చేస్తున్న మాట వాస్తవమే. మహా టెన్నిస్ ఫౌండేషన్‌తో ప్రశాంత్ సుతర్ నాకు అండగా ఉన్నారు. అలాగే ఐఓసీఎల్ నుంచి జీతం వస్తుంది. కానీ నాకు బడా స్పాన్సర్ ఎవరూ లేరు' అని సుమిత్ వెల్లడించాడు. సుమిత్ వాడే టెన్నిస్ రాకెట్, షూస్ తదితర వస్తువులను యానెక్స్, యాసిక్స్ (ఏఎస్ఐసీఎస్) కంపెనీలు అందజేస్తున్నాయి. ఈ ఏడాది సుమిత్ ఏకంగా 24 టోర్నమెంట్లలో ఆడాడు. భారత్ నుంచి గ్రాండ్‌స్లామ్స్ ఆడుతున్న ఏకైక సింగిల్స్ ప్లేయర్ సుమిత్ ఒక్కడే. తాజాగా యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లో ఓడిన అతనికి 22 వేల డాలర్ల (సుమారు రూ.18 లక్షలు) ప్రైజ్ మనీ వచ్చింది. ఇలా తనకు వచ్చిన డబ్బును ఇన్వెస్ట్ చేస్తున్నట్లు సుమిత్ చెప్పాడు. 'ఫిజియోలు లేకుండా.. కేవలం ఒక్క కోచ్‌ను మాత్రమే వెంట పెట్టుకొని ఏడాదంతా టోర్నమెంట్ల కోసం వెళ్తుంటేనే రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చు అవుతోంది. అందుకే నాకు వచ్చే డబ్బులను దీనికి వాడుకుంటున్నా' అని చెప్పుకొచ్చాడు. 'గత కొన్నేళ్లుగా భారత్‌లో నెంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్‌గా ఉన్నా. కానీ నాకు ఎలాంటి సపోర్ట్ దక్కడం లేదనిపిస్తోంది. గ్రాండ్‌స్లామ్స్ ఆడేందుకు క్వాలిఫై అవుతున్న ఒకే ఒక్క ప్లేయర్ను నేను. గత కొంతకాలం గా ఒలింపిక్స్‌లో భారత్ తరఫున టెన్నిస్ మ్యాచ్ గెలిచింది కూడా నేనొక్కడినే. అయినా నాకు దక్కాల్సిన సహకారం అందడం లేదు' అని సుమిత్ ఆవేదన వ్యక్తం చేశాడు.

# వారణాసిలో క్రికెట్ స్టేడియం.. ఫొటోలు చూసి వావ్ అంటున్న ఫ్యాన్స్!

భారత్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే ఇక్కడ ఎన్నో క్రికెట్ స్టేడియాలు ఉన్నాయి. ఇప్పుడు వీటికి మరో స్టేడియం కలవనుంది. ప్రపంచంలోని పురాతన నగరాల్లో ఒకటైన కాశీలో క్రికెట్ స్టేడియం నిర్మించడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడి గంజరి ప్రాంతంలో నిర్మించనున్న ఈ స్టేడియానికి ఈ నెల 23న ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారు. దీని నిర్మాణం కోసం రూ.450 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. మొత్తం 30 వేల మంది ప్రేక్షకుల కెపాసిటీతో దీన్ని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ మ్యాచులు కూడా నిర్వహించేలా దీన్ని నిర్మిస్తారట. బీసీసీఐ, ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) కలిసి స్టేడియం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయట. ఈ కార్యక్రమానికి పలువురు క్రికెట్ స్టార్లు కూడా హాజరవుతారని సమాచారం. ప్రధాని మోదీ వచ్చే ఈ కార్యక్రమం కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు మొదలు పెట్టామని డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపారు. 'సెప్టెంబర్ 23న స్టేడియం శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది. ప్రధాని మోదీ కూడా హాజరయ్యే ఈ కార్యక్రమం కోసం గంజరిలో ఏర్పాట్లు మొదలయ్యాయి. బీసీసీఐ అధికారులతోపాటు స్టార్ క్రికెటర్లు కూడా హాజరయ్యే ఈ కార్యక్రమం భారీ ఎత్తున జరుగుతుంది' అని ఆయన వివరించారు. ఎల్ అండ్ టీ సంస్థ ఈ స్టేడియం డిజైన్ను రూపొందించింది. యూపీసీఏ దీనికి ఆమోదం తెలిపిన అనంతరం.. వివిధ శాఖల నుంచి నో-ఆబ్జెక్షన్ పరిమితులు తీసుకుంటారు. మొదటి దశలో స్టేడియం కోసం స్థల సమీకరణ జరగనుంది. ఇది పూర్తయిన తర్వాత స్టేడియం బౌండరీ గోడ నిర్మిస్తారు. భూ సమీకరణ కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.120 కోట్లు జారీ చేసింది. మిగతా రూ.330 కోట్లను స్టేడియం నిర్మాణం కోసం దశల వారీగా విడుదల చేస్తుందని సమాచారం. యూపీ నుంచి సురేష్ రైనా, కుల్దీప్ యాదవ్, పీయూష్ చావ్లా, మహమ్మద్ కైఫ్, ప్రవీణ్ కుమార్ వంటి పలువురు ప్లేయర్లు భారత్కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. వారణాసిలో నిర్మించే ఈ స్టేడియం వల్ల మరింత మంది యువతకు క్రికెట్ ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తు వైపు వాళ్ల అడుగులు వేసేందుకు స్టేడియం ఉపకరిస్తుందని పలువురు అంటున్నారు. ఏదేమైనా ఈ స్టేడియం డిజైన్ ఫొటోలు చూసిన ఫ్యాన్స్ మాత్రం ఆశ్చర్యపోతున్నారు. ఇదే స్థాయిలో కనుక స్టేడియం ఉంటే అదిరిపోతుందని అంటున్నారు.





# రెడ్ హాట్ లుక్‌తో కిల్లర్ బ్యూటీ




మనం సినిమా manamcinema

రెడ్ హాట్ లుక్‌తో కిల్లర్ బ్యూటీ అందానికి అందం ప్రతిభతో యువతరం దృష్టిని ఆకర్షించింది కృతిశెట్టి. కన్నడ రంగం నుంచి వచ్చి టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా వెలిగిపోతోంది. ఉప్పెన సినిమాతో తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ బ్యాక్ టు బ్యాక్ పలు భారీ చిత్రాల్లో అవకాశాలు అందుకుంది. అందుకే ఇప్పుడు తన కెరీర్ పరిధిని మరింతగా విస్తరించేందుకు, తనను తాను మెరుగులు దిద్దుకునేందుకు ఈ భామ ప్రయత్నిస్తోందట. ఇంతలోనే మరో ఏడాది పెద్దదైపోయింది. 21 సెప్టెంబర్ 2023.. నాటికి కృతి శెట్టికి 19 ఏళ్లు నిండుతాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానుల కోసం స్పెషల్ ట్రీట్ ప్లాన్ చేసింది ఇలా. ఈ ఫోటోలలో ముదురు ఎరుపు రంగు హాల్టర్ టాప్ మినీ దుస్తులలో ఎంతో అందంగా కనిపించింది. డిజైనర్ లుక్ కి తగ్గట్టుగానే, ముదురు ఎరుపు రంగు లిప్‌స్టిక్‌తో కిల్ చేసింది. ఇది కృతి అద్భుతమైన రూపానికి అదనపు ఆకర్షణను పెంచింది. ఈ స్పెషల్ లుక్‌తో పాటు, కృతి శెట్టి ఒక అందమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేసింది.'నేను భూమిపై మరొక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నాను. ఇదంతా కృతజ్ఞత మాత్రమే నేను కలిగి ఉన్నదంతా, నా కోసం నేను చేసినదంతా, నాకు ఇచ్చినదంతా... ఆనందం, ప్రేమ, ద్వేషం, బాధ... ఇవే నన్ను ఈ రోజు నన్ను నేనుగా మలిచినవి.. దీనికి చాలా కృతజ్ఞతలు... నా గొప్ప ప్రేరణ నా కుటుంబం.. మీ అందరికీ కృతజ్ఞతలు... అడుగడుగునా నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు' అని రాసింది. ఈ కొద్దిపాటి ప్రయాణంలో తనతో ఉన్న కుటుంబం, మద్ధతుదారులకు తనదైన శైలిలో కృతి ధన్యవాదాలు తెలిపింది.



# అక్కినేని నాగేశ్వరరావు కారణజన్ముడు

అక్కినేని నాగేశ్వరరావు కారణజన్ముడు అని సినీ నటుడు బ్రహ్మానందం కొనియాడారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏఎన్నార్ శతజయంతి కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కినేని విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అక్కినేని కుటుంబసభ్యులతో పాటు అల్లు అర వింద్, బ్రహ్మానందం, మురళీమోహన్, జయసుధ, మోహన్‌బాబు, శ్రీకాంత్, జగపతిబాబు, రామ్ చరణ్, రాజేంద్రప్రసాద్, మహేశ్ బాబు, రానా, విష్ణు, నాని, దిల్ రాజు, రాజమౌళి, కీర వాణి, సుబ్బిరామిరెడ్డి, డీజీపీ అంజనీకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ ఏఎన్నార్ విగ్రహావిష్కరణ చూడటమే మహాభాగ్యమని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి అద్భుతమైన స్థితికి ఏఎన్నార్ చేరుకున్నారని బ్రహ్మానందం అన్నారు. అద్భుతమైన స్థితికి చేరుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. నటన అనే చిన్న అర్హతతో ఏఎన్నార్ మహోన్నత వ్యక్తిగా మారారని కొనియాడారు. అక్కినేని నాగేశ్వరరావు సర్వ సాధారణంగా ఉంటారని, ఆయన క్రమశిక్షణ చాలా కఠినంగా ఉంటుందన్నారు. ఏఎన్నార్‌కు వచ్చినన్ని అవార్డులు ఇంకెవరికీ రాలేదని.. ఆయన పొందిన సన్మానాలు ఇంకెవరికీ జరగలేదని తెలిపారు.

# నవదీప్ విచారణకు హైకోర్టు ఆదేశం

హీరో నవదీప్‌కు హైకోర్టులో షాక్ తగిలింది. డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నవదీప్ పేరు బయటకు రావడం ఇప్పుడు కొత్తేమి కాదు గతంలో చాలా సార్లు డ్రగ్స్ వ్యవహారంలో నవదీప్ పేరు వినిపించింది. మొన్నీమధ్య సీపీ నవదీప్ డ్రగ్స్ వాడకంలో నవదీప్ పేరును ప్రస్తావించారు కూడా. కానీ అది తాను కాదు అంటూ బుకాయించే ప్రయత్నం చేశాడు. తాజాగా నవదీప్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగిసింది. 41ఏ కింద నవదీప్‌కు నోటీసులు ఇవ్వాలన్న హైకోర్టు ఆదేశించింది. అలాగే విచారణకు హాజరు కావాలని నవదీప్‌కు హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా నవదీప్‌పై గతంలోనూ డ్రగ్స్ కేసులు ఉన్నాయని పోలీసులు హైకోర్టుకు తెలిపారు. గతంలో ఉన్న డ్రగ్స్ కేసుల్లో నవదీప్ నిందితుడిగా లేడని అతని తరపు న్యాయవాది సిద్దార్థ్ వాదించారు. గతంలోనూ దర్యాప్తు సంస్థల ముందు నవదీప్ హాజరయ్యారని తెలిపారు అడ్వకేట్ సిద్దార్థ్. మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్‌కు ఎలాంటి సంబంధం లేదని అడ్వకేట్ గట్టిగానే వాదించారు. డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ డ్రామా ఆడుతున్నదంటున్నారు పోలీసులు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో తనకు ఏమి సంబంధం లేదంటూ మొదట బుకాయించాడు నవదీప్. పోలీసులు ఎందుకు తన పేరు చెప్పారో తెలియడం లేదని, మీడియా సమావేశంలో పోలీసులు తెలిపిన పేరు తనది కాదంటూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టుకొచ్చాడు ఈ యంగ్ హీరో. అయితే నవదీప్ ఇంట్లో నార్కోటిక్ పోలీసులు సోదాలు నిర్వహించారు. దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించాడు. అయితే పోలీసుల దర్యాప్తుకు నవదీప్ స్పందించడం లేదు. హైకోర్టు ఆదేశాలతో పోలీసుల విచారణకు సహకరిస్తాడా? లేదా అన్నది తెలియడం లేదు. నవదీప్ డ్రగ్స్ కన్స్యూమ్ చేసినట్టు నార్కోటిక్ వద్ద సరిపడా ఆధారాలు ఉన్నాయని తెలుస్తోంది. డ్రగ్స్ కేసులో నవదీప్ సహకరించకుంటే అరెస్ట్ చేస్తామని నార్కోటిక్ పోలీసులు తెలిపారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.